# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 146 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 25-07-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




గిరిజన పాఠశాలలకు పక్కా భవనాలు..

ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం: మంత్రి లోకేశ్



విద్యార్థుల పోరాటానికి సలాం.. నీట్ వివాదంపై గళమెత్తిన దర్శకుడు శేఖర్ కమ్ముల

## గడువుకు రెండేళ్ల ముందే.. బంగ్లాదేశ్ అధ్యక్షుడు రాజీనామా

- అధ్యక్ష పదవికి మహమ్మద్ షహబుద్దీన్ రాజీనామా
- ప్రభుత్వంతో విభేదాలు, షేక్ హసీనాతో సంబంధాలే కారణమని ఆరోపణలు
- డిసెంబర్‌లో స్వదేశానికి వస్తానని షేక్ హసీనా ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామం



పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ఆ దేశాధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ తన పదవికి - మిగతా 2 లో

## లండన్ లగ్జరీ హోటల్‌లో సౌదీ రాకుమారుడి మృతి

- మద్యం, డ్రగ్స్ కలిపి తీసుకోవడంతో ప్రమాదవశాత్తు మరణించినట్లు నిర్ధారణ
- రక్తంలో అధిక స్థాయిలో ఆల్కహాల్, యాంగ్జైటీ మందులు ఉన్నట్లు గుర్తింపు
- ఇది ఆత్మహత్య కాదని, ఎలాంటి కుట్ర జరగలేదని యూకే కోర్టు స్పష్టం



సౌదీ అరేబియాకు చెందిన 29 ఏళ్ల యువరాజు అబ్దుల్లా బిన్ ఫహద్ లండన్‌లోని ఒక విలాసవంతమైన హోటల్‌లో కన్నుమూయడంపై - మిగతా 2 లో

## విద్యార్థులతో చంద్రబాబు, లోకేశ్ మధ్యాహ్న భోజనం



- రంపచోడవరంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్... హాజరైన చంద్రబాబు, లోకేశ్
- మధ్యాహ్న భోజనం నాణ్యతను విద్యార్థులను అడిగి స్వయంగా తెలుసుకున్న వైనం
- పోషకాహార లోపం నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచన
- ఉదయం రాగి మాల్ట్, మధ్యాహ్నం చిక్కీ ఇస్తున్నామన్న మంత్రి లోకేశ్
- విద్యార్థుల కోరిక మేరకు వారితో కలిసి ఫొటోలు దిగిన ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న - మిగతా 2 లో

## కాక్రోచ్ జనతా పార్టీపై వేణుస్వామి జోస్యం



- కాక్రోచ్ జనతా పార్టీతో బీజేపీకి తీవ్ర నష్టం తప్పదన్న వేణుస్వామి
- రాజకీయ నష్టంలో 90 శాతం బీజేపీకేనని సంచలన అంచనా
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఖాయమని జోస్యం

దేశవ్యాప్తంగా పరీక్షల అక్రమాలపై యువత చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో వెలుగులోకి - మిగతా 2 లో

# ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండకూడదు

- తల్లి, చెల్లిని గౌరవించని వారు రాజకీయాలకు అనర్హులన్న సీఎం
- డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యను ప్రస్తావిస్తూ గత పాలనపై విమర్శలు
- పిల్లలకు చదువును మించిన గొప్ప ఆస్తి మరొకటి లేదని స్పష్టీకరణ
- ప్రభుత్వ బడులపై నమ్మకంతో లక్షా పది వేల మంది చేరారని వెల్లడి
- ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం



2లో

తల్లిని, సొంత చెల్లిని గౌరవించని వారు సమాజానికి ఏం మేలు చేస్తారని, అలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటానికి అనర్హులని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కనీస విలువలు లేని వారు రాజకీయాల్లో

# పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

- 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా?
- మోదీ సెల్ఫీ వీడియో ఎఫెక్ట్.. రాత్రికి రాత్రే 10 లక్షల ఫాలోవర్లు!
- పేపర్ లీక్‌లపై ప్రధాని మోదీ కీలక వీడియో సందేశం
- ఒక్కసారిగా 10 లక్షల మంది పెరిగిన ఇన్‌స్టా ఫాలోవర్లు
- మొత్తం ఫాలోవర్ల సంఖ్య 101 మిలియన్లకు చేరిక
- దోషులకు కఠిన శిక్షలు తప్పవని విద్యార్థులకు హామీ
- ప్రపంచంలోనే అత్యధిక ఫాలోవర్లు ఉన్న నేతగా మోదీ



2లో

ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయంపై ఆయన ఇచ్చిన భరోసాకు ప్రజల నుంచి విస్తృత ఆమోదం లభించిందనడానికి నిదర్శనంగా..

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ



- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు నీట్‌పై చర్చ ఉండదన్న రాహుల్
- నీట్ వివాదంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సభలో తన మైక్‌ను లాగేసుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపణ
- విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని విపక్షాల డిమాండ్
- మంత్రి రాజీనామా డిమాండ్‌తో పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్టంభన

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా - మిగతా 2 లో

## జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ



- జూలై 27న ఢిల్లీలో జరిగే నిరసనలో పాల్గొననున్న బెంగాల్ మాజీ సీఎం
- కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలోని యువత ఉద్యమానికి మద్దతు
- లోక్‌సభలో టీఎంసీ డిప్యూటీ లీడర్‌గా సౌగతా రాయ్ నియామకం

తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ - మిగతా 2 లో

## నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు



- విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రం అహర్నిశలు కృషి చేస్తోందన్న బండి సంజయ్
- నీట్ ఘటనపై మోదీ తీవ్రంగా కలత చెందారని వ్యాఖ్య
- ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పారన్న బండి సంజయ్

ఢిల్లీలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. - మిగతా 2 లో

## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?



- బీజేపీతో బీఆర్ఎస్ పార్టీకి లోపాయకారీ ఒప్పందం ఉందన్న మహేశ్ గౌడ్
- వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపణ
- రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శ

ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎందుకు - మిగతా 2 లో

# డ్రగ్స్ నిరోధానికి కఠిన నిబంధనలు తీసుకురావాలి

- డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని
- ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.
- డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది.



2లో

హైదరాబాద్, జులై 24: డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు

అఖండ భూమి

శనివారం 16-04-2025

## విద్యార్థులతో చంద్రబాబు, లోకేశ్ మధ్యాహ్న భోజనం

మొదటిపేజీ తరువాయి – భోజనం చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో జరిగిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) కార్యక్రమం అనంతరం వారు స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనశాలలో కూర్చుని వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యత గురించి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆరా తీశారు. "భోజనం ఎలా ఉంది? రుచిగా ఉందా?" అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, విద్యార్థుల్లో విటమిన్ లోపాలను నివారించేందుకు పోషకాల కూడిన ఆహారాన్ని అందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సూచనలపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, ప్రభుత్వం ఇప్పటికే ఆ దిశగా చర్యలు తీసుకుంటోందని వివరించారు. విద్యార్థులందరికీ కంటి పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. అల్పాహారంగా ఏమైనా అందిస్తున్నారా అని సీఎం అడగగా, ఉదయం పూట రాగి మాల్ట్, మధ్యాహ్న భోజనంతో పాటు చిక్కీ కూడా అందిస్తున్నామని లోకేశ్ బదులిచ్చారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచన చేశారు. విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయంలో స్నాక్‌గా చిక్కీలు అందించే ఏర్పాటు చేస్తే మరింత బాగుంటుందని సూచించారు. భోజనం అనంతరం పలువురు విద్యార్థులు ముఖ్యమంత్రితో ఫొటోలు దిగాలని ఉందని కోరారు. వారి అభ్యర్థనకు వెంటనే స్పందించిన చంద్రబాబు, విద్యార్థులతో ప్రత్యేకంగా ఫొటోలు దిగి వారిని ఆనందపరిచారు. సీఎం, మంత్రి నేరుగా తమతో కలిసి భోజనం చేయడం, ఆప్యాయంగా పలకరించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కాక్రోచ్ జనతా పార్టీపై వేణుస్వామి జోస్యం

మొదటిపేజీ తరువాయి – వచ్చిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ)పై ప్రముఖ జ్యోతిష్కుడు వేణుస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పార్టీ ఆవిర్భావం వల్ల ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని అధికార భారతీయ జనతా పార్టీకి (బీజేపీ) రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన జోస్యం చెప్పారు. సీజేపీ జాతక రీత్యా గ్రహగతులు బలంగా ఉన్నాయని, ఇది భవిష్యత్తులో బీజేపీకి గట్టి సవాలుగా పరిణమించనుందని విశ్లేషించారు. ఓ సందర్భంలో యువతను ఉద్దేశించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ 'బొద్దింకలు' అని పోల్చడంతో, ఆ వ్యాఖ్యలకు నిరసనగా ఈ ఉద్యమం రూపుదిద్దుకుంది. బోస్టన్‌లో ఉన్నత విద్యనభ్యసిస్తున్న అభిజీత్ దీప్కే అనే విద్యార్థి దీన్ని ఒక క్రమబద్ధమైన ఉద్యమ కార్యాచరణగా మలిచారు. ప్రస్తుతం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. తాజాగా సీజేపీ జాతకాన్ని విశ్లేషించిన వేణుస్వామి, ఆ పార్టీ కుండలిలో బుధాదిత్య యోగం, కాలసర్ప రాజయోగం ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు ఈ ఉద్యమానికి విశేష ప్రజాదరణ లభిస్తుందని ఆయన అంచనా వేశారు. ఒకవేళ ఈ ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే, అది అంతిమంగా బీజేపీకే ఎదురుదెబ్బగా మారుతుందని ఆయన హెచ్చరించారు. కాక్రోచ్ జనతా పార్టీ వల్ల చేకూరే రాజకీయ నష్టంలో దాదాపు 90 శాతం బీజేపీకే ఉంటుందని ఆయన వ్యాఖ్యానించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని, అలాగే సీజేపీకి చెందిన ముగ్గురు కీలక నేతలు జైలుకు వెళ్లే అవకాశం ఉందని వేణుస్వామి విశ్లేషించారు.

## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?

మొదటిపేజీ తరువాయి – పాల్గొనలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీతో ఉన్న లోపాయకారీ ఒప్పందం కారణంగానే బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి నిరసన తెలపలేకపోయారని ఆయన విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు తెచ్చుకుని, వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపించారు. దేశంలో పలు ప్రాంతీయ పార్టీల వలే బీఆర్ఎస్ కూడా బీజేపీ గుప్పిట్లోనే ఉందనేది పచ్చి నిజమని, అందుకే గడిచిన పదేళ్లలో బీజేపీ ప్రతిపాదించిన బిల్లులన్నింటికీ బీఆర్ఎస్ మద్దతుగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లకపోయినా, నీట్ ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచారని అన్నారు. నెల రోజులుగా నీట్ సమస్యపై స్పందించని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ధర్నా చౌక్ వద్ద కూర్చుని నాటకాలు ఆడుతున్నారని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదని, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లోకి వెళ్లే ధైర్యం వారికి ఉందా అని నిలదీశారు. గత పాలనలో ఎంతోమంది విద్యార్థుల బలవన్మరణాలకు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బాధ్యులెవరని ప్రశ్నించారు. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సాగిన పోలీసు రాజ్యం, విచ్చలవిడిగా జరిగిన ఇసుక మాఫియా దోపిడీని తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఆయన ధ్వజమెత్తారు. నీళ్ల ప్రాజెక్టుల గురించి హరీశ్ రావు మాట్లాడుతున్నారని, కానీ వారి పాలనలో నీళ్ల పేరుతో జరిగిన భారీ దోపిడీ, అక్రమాలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని స్పష్టం చేశారు.c

## జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ నిరసనలో పాల్గొననున్న మమతా బెనర్జీ

మొదటిపేజీ తరువాయి – ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జాతీయ రాజకీయాల్లో మరోసారి కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నారు. పోటీ పరీక్షల్లో సంస్కరణలు కోరుతూ యువత చేపట్టిన ఉద్యమానికి ఆమె తన మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా, జూలై 27న ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొంటానని శుక్రవారం వెల్లడించారు. ఇదే సమయంలో, లోక్‌సభలో టీఎంసీ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడిగా సీనియర్ నేత సౌగతా రాయ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. బీర్భూమ్ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికైన నటి, రాజకీయ నాయకురాలు శతాబ్ది రాయ్ స్థానంలో సౌగతా రాయ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో, ఆ పార్టీకి చెందిన 20 మంది ఎంపీలు త్రిపుర కేంద్రంగా పనిచేసే 'నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా'లో చేరారు. వారిలో శతాబ్ది రాయ్ కూడా ఉన్నారు. మూడు రోజుల క్రితం కోల్‌కతాలో జరిగిన తృణమూల్ కాంగ్రెస్ అమరవీరుల దినోత్సవ ర్యాలీలో మమతా బెనర్జీ ప్రసంగించారు. తాను త్వరలో కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలో పాల్గొంటానని ఆ సందర్భంగా వెల్లడించారు. తాజాగా, ఆ నిరసనలో పాల్గొనే తేదీని ఆమె ఖరారు చేశారు. తన ఢిల్లీ పర్యటనలో మమతా బెనర్జీ కేవలం సీజేపీ నేతృత్వంలోని ఉద్యమంలో పాల్గొనడానికే పరిమితమవుతారా లేక వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులతో, ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనాయకత్వంతో సమావేశాలు నిర్వహిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది.

## గడువుకు రెండేళ్ల ముందే బంగ్లాదేశ్ అధ్యక్షుడు రాజీనామా



మొదటిపేజీ తరువాయి – రాజీనామా చేశారు. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మరో రెండేళ్ల సమయం ఉండగానే ఆయన ఈ కీలక నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే, అనారోగ్య కారణాల వల్లనే ఆయన పదవి నుంచి తప్పుకున్నారని స్థానిక మీడియా వెల్లడించింది. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వంతో విభేదాలు, మాజీ ప్రధాని షేక్ హసీనాతో ఉన్న సన్నిహిత సంబంధాలే ఈ రాజీనామాకు ప్రధాన కారణాలని తెలుస్తోంది. 2024లో విద్యార్థి ఉద్యమం నేపథ్యంలో అధికారాన్ని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనా, డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి వస్తానని ఇటీవలే ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొద్ది రోజులకే అధ్యక్షుడు రాజీనామా చేయడం గమనార్హం. 2023లో షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ మద్దతుతో షహబుద్దీన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత, ఆ నాటి పాలనకు సంబంధించి కీలక రాజ్యాంగ పదవిలో కొనసాగుతున్న చివరి వ్యక్తి ఆయనే. ఆయన పదవీకాలం 2028 ఏప్రిల్ వరకు ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ముందుగానే తప్పుకోవాలని నిర్ణయించుకున్నారు. షేక్ హసీనా పదవీచ్యుతురాలైనప్పటి నుంచి షహబుద్దీన్ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు గతంలోనే సంకేతాలిచ్చారు. తాజాగా ఆయన రాజీనామా చేయడంతో, బంగ్లాదేశ్ రాజ్యాంగ నిబంధనల ప్రకారం పార్లమెంట్ స్పీకర్ హఫీజుద్దీన్ అహ్మద్ తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

# ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండకూడదు

మొదటిపేజీ తరువాయి – కొనసాగడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని ఆయన అన్నారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న చంద్రబాబు, గత ప్రభుత్వ హయాంలో అరాచకాలు జరిగాయంటూ ధ్వజమెత్తారు. ఈ నియోజకవర్గంలోనే ఒక దళిత డ్రైవర్‌ను దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన నేతలు రాజకీయం చేశారని, అలాంటి దుర్మార్గాలను ప్రజలు మరిచిపోకూడదని పిలుపునిచ్చారు. మంచిని ప్రోత్సహించి, చెడును నిలదీసినప్పుడే సమాజంలో మార్పు వస్తుందని ఆయన స్పష్టం చేశారు. తాము రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి కూటమిగా పనిచేస్తుంటే, కొందరు మాత్రం కేవలం బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పిస్తే, దానిపైనా విమర్శలు చేస్తూ నియామకమైన టీచర్ల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని, అధికారులు గానీ, నేతలు గానీ ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థ ప్రాధాన్యతను వివరిస్తూ.. పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వగలిగే శాశ్వతమైన, గొప్ప ఆస్తి చదువేనని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే విద్యాశాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వ బడులపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని, అందుకే ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల నుంచి లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని అన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశాలకు తల్లులతో పాటు తండ్రులు కూడా తప్పనిసరిగా హాజరై తమ పిల్లల ప్రగతిని సమీక్షించుకోవాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సాధిస్తారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలను 10 శాతం పెంచామని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని గత ప్రభుత్వానికి భిన్నంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని గుర్తుచేశారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలను ఆపలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తల్లికి వందనం నిధులను ఇప్పటికే తల్లుల ఖాతాల్లో జమ చేశామని, ప్రతి నెలా ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2.0 కింద గ్యాస్ సిలిండర్లు వంటి హామీలను నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఆగస్టు నుంచి 'సంజీవని' హెల్త్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని, ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. సభలో పలువురు విద్యార్థులు తమ లక్ష్యాలు, ఆశయాలను వెల్లడించగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ వారిని అభినందించారు. తాను భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిగా మారి ముఖ్యమంత్రికి రిపోర్ట్ చేస్తానని చెప్పిన విద్యార్థి సాత్విక్‌ను సీఎం ప్రత్యేకంగా అభినందిస్తూ, అతని సంకల్పం తప్పకుండా నెరవేరుతుందని ఆకాంక్షించారు. "డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టు అచీవ్" అనేది తాను ఎప్పుడూ చెప్పే సందేశమని పేర్కొన్న సీఎం... పిల్లలను ప్రోత్సహించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. విద్యార్థుల ఆలోచనలు, అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేలా వారితో నిరంతరం సంభాషించాలని సూచించారు.

# నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు

మొదటిపేజీ తరువాయి – తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని స్పష్టం చేశారు. నీట్ ఆందోళనల ముసుగులో దేశంలో అరాచకాలు సృష్టించేందుకు కొన్ని కుట్ర శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఎండగట్టారు. నీట్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల కలలు, తల్లిదండ్రుల ఆశలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్రంగా కలత చెందారని బండి సంజయ్ తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశామని, ఇప్పటికే సీబీఐ విచారణ వేగవంతం చేసి 11 మంది ఫ్యాకల్టీ సహా మొత్తం 17 మందిని అరెస్ట్ చేసిందని చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా దీనిపై క్షమాపణలు చెప్పారని గుర్తుచేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరం ఏమాత్రం వృథా కాకూడదనే ఉద్దేశంతో కేవలం 40 రోజుల్లోనే మళ్లీ పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను కూడా వెల్లడించామని వివరించారు. ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో కమ్యూనిస్టు శక్తులు తీవ్ర అరాచకం సృష్టించాయని ఆయన ఆరోపించారు. ఏకంగా దేశ పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు చేస్తూ, దేశ వ్యతిరేక నినాదాలతో విరుచుకుపడ్డారని మండిపడ్డారు. నిరసనల పేరుతో పోలీసులపై, మహిళా జర్నలిస్టులపై అత్యంత అసభ్యకరంగా ప్రవర్తిస్తూ దాడులు చేశారని విమర్శించారు. ఈ హింసలో 118 మంది పోలీసుల తలలు పగిలి తీవ్ర గాయాలైనా, అత్యంత సంయమనం పాటిస్తూ ఫైరింగ్ చేయలేదని, శాంతిభద్రతల రక్షణ కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో చెలరేగిన ఈ ఉద్రిక్తతల వెనుక విదేశీ కుట్ర కోణం ఉందని బండి సంజయ్ సంచలన ఆరోపణ చేశారు. పాకిస్థాన్ కేంద్రంగా సోషల్ మీడియాలో నిమిషాల వ్యవధిలో విష ప్రచారం చేస్తూ, దేశంలో అశాంతిని రేపేందుకు కుట్రలు పన్నుతున్నారని వెల్లడించారు. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, భారత్‌లో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్న పాకిస్థాన్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను తక్షణమే బ్లాక్ చేసిందని బండి సంజయ్ తెలిపారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ

మొదటిపేజీ తరువాయి – చేసే వరకు లోక్‌సభలో ఎలాంటి చర్చకూ ఒప్పుకునేది లేదని విపక్ష నేత (ఎల్‌ఓపీ) రాహుల్ గాంధీ శుక్రవారం స్పష్టం చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించాకే తదుపరి సంభాషణ ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ వాయిదా పడిన కాసేపటికే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతకుముందు, పేపర్ లీకేజీల అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభలో ప్రకటించారు. పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కఠిన చట్టాలు తెస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ, రాహుల్ గాంధీ చర్చకు సహకరించాలని రిజిజు కోరారు. అనంతరం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, తన మైక్‌ను లాగేసుకున్నారని ఆరోపించారు. విద్యార్థుల తరఫున విపక్షాలు మూడు ప్రధాన డిమాండ్లు చేస్తున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. అవి:

1. "అవినీతిపరుడైన" విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.
2. నిరసన చేస్తున్న విద్యార్థులపై దాడి చేసి, కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి.
3. విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలి.

"ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించే వరకు మేం ఎలాంటి చర్చలు జరపబోం," అని రాహుల్ దృఢంగా చెప్పారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి నీట్-యూజీ పరీక్ష పత్రాల లీకేజీ అంశం పార్లమెంటును కుదిపేస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కొత్త చట్టం తెచ్చామని చెబుతున్నప్పటికీ, మంత్రి రాజీనామా చేయాల్సిందేనని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ వివాదంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది.

# లండన్ లగ్జరీ హోటల్‌లో సౌదీ రాకుమారుడి మృతి

మొదటిపేజీ తరువాయి – స్పష్టత వచ్చింది. మితిమీరిన మద్యం, మాదకద్రవ్యాల వల్లే ఆయన ప్రమాదవశాత్తు మరణించినట్లు యూకే దర్యాప్తులో తేలింది. ఈ మరణంలో ఎలాంటి కుట్ర కోణం లేదని, ఇది ఆత్మహత్య కూడా కాదని స్థానిక కోర్టు స్పష్టం చేసింది. గతేడాది చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి విచారణలో తాజాగా కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. 2025 నవంబర్ 25న లండన్‌లోని కెన్సింగ్‌టన్ ప్రాంతంలో ఉన్న మారియట్ హోటల్ గదిలోని బాత్రూమ్‌లో ప్రిన్స్ అబ్దుల్లా అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. పారామెడికల్ సిబ్బంది ఆయనను పరీక్షించి, అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు. ఇన్నర్ వెస్ట్ లండన్ కరోనర్ కోర్టులో జరిగిన విచారణలో దిగ్భ్రాంతికర విషయాలు వెల్లడయ్యాయి. టాక్సికాలజీ నివేదిక ప్రకారం, ఆయన రక్తంలో బ్రిటన్ చట్టబద్ధమైన డ్రైవింగ్ పరిమితి కంటే మూడు రెట్లు అధికంగా మద్యం ఉన్నట్లు తేలింది. దీనితో పాటు ఆయన శరీరంలో 'జీహెచ్‌బీ' వంటి పార్టీ డ్రగ్స్, గంజాయి ఆనవాళ్లు, ఆందోళనను తగ్గించే 'జానాక్స్' ఔషధాల మోతాదు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వీటన్నింటి మిశ్రమ ప్రభావంతో గుండెపోటు రావడమే మరణానికి కారణమని కోర్టు నిర్ధారించింది. ప్రిన్స్ అబ్దుల్లా కొంతకాలంగా మద్యపానంతో పాటు జానాక్స్ వంటి ఔషధాలకు బానిసయ్యారని, ఇందుకోసం ఆయన చికిత్స కూడా పొందినట్లు విచారణలో వెల్లడైంది. చికిత్సలో భాగంగా 2025 ఆగస్టులో ఆయన 'డిటాక్స్' ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అయితే, ఆయనకు ఆత్మహత్య చేసుకునే ఆలోచనలు లేవని వైద్యులు కోర్టుకు తెలిపారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, ఘటనకు ముందు రోజు రాత్రి ఆయన ఒంటరిగానే తన గదికి వెళ్లినట్లు నిర్ధారణ అయింది. 2025 డిసెంబర్ 2న సౌదీ రాయల్ కోర్టు ఆయన మరణాన్ని అధికారికంగా ప్రకటించగా, రియాద్‌లో అంత్యక్రియలు నిర్వహించారు.

# పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం



మొదటిపేజీ తరువాయి – రాత్రికి రాత్రే ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో దాదాపు 10 లక్షల మంది కొత్త ఫాలోవర్లు చేరారు. దీంతో ఆయన మొత్తం ఫాలోవర్ల సంఖ్య 101 మిలియన్ల (10.1 కోట్లు) మైలురాయిని దాటింది. గురువారం రాత్రి ప్రధాని పోస్ట్ చేసిన ఈ సెల్ఫీ వీడియోలో, పేపర్ లీక్‌ల సమస్యపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న తీవ్రమైన ఆవేదనను తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు. గత రెండున్నర నెలలుగా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల కోసం ఎలాంటి జాప్యం లేకుండా పరీక్షలు నిర్వహించామని, కేవలం ఐదు రోజుల క్రితం జులై 19న ఫలితాలు కూడా ప్రకటించామని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా విజయం సాధించిన విద్యార్థుల నుంచి ఆనందకరమైన వార్తలు వస్తున్నాయని అన్నారు. ఇంతటితోనే తమ ప్రభుత్వం సంతృప్తి పడదని, పరీక్షల అక్రమాలకు పాల్పడేవారికి కఠిన శిక్షలు విధించేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ఒక బలమైన ప్రతిపాదనను తాను వ్యక్తిగతంగా సిద్ధం చేశానని ఆయన వెల్లడించారు. ఈ పరిణామం ప్రపంచ వేదికపై ప్రధాని మోదీకి డిజిటల్ మాధ్యమాల్లో ఉన్న భారీ ఆదరణను మరోసారి రుజువు చేసింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది ఫాలోవర్లు ఉన్న రాజకీయ నాయకుడిగా, ప్రపంచ నేతగా ఆయన కొనసాగుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి ఇతర ప్రముఖ అంతర్జాతీయ నేతలతో పోలిస్తే మోదీ ఫాలోవర్ల సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ వీడియో ద్వారా అసమ్మతి తెలిపేవారితో చర్చకు సిద్ధమనే సంకేతం ఇస్తూనే, అవినీతిపై తన ప్రభుత్వ జీరో టాలరెన్స్ విధానాన్ని చాటుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం దోషులకు 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా సవరణలు నీట్-యూజీ వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలుదేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్ష పత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) చట్టం-2024కు సవరణలు చేస్తూ, దోషులకు మరింత కఠిన శిక్షలు విధించే ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నూతన సవరణల ప్రకారం, ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడే వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం వ్యక్తిగత అక్రమాలకు మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తున్నారు. వ్యవస్థీకృత నేరాలకు ఇప్పటికే కఠిన శిక్షలు ఉన్నప్పటికీ, తాజా సవరణలతో వాటిని మరింత పటిష్ఠం చేయనున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్-యూజీ 2026 పరీక్ష పత్రం లీక్ కావడంతో, ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరిణామంతో పాటు పలు ఇతర పోటీ పరీక్షల్లోనూ అక్రమాలు చోటుచేసుకోవడంతో విద్యార్థి లోకం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

## నీట్ పేపర్ లీకేజీపై బోనకల్‌లో బీఆర్ఎస్ నిరసన

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు -- మాజీ జెడ్పిటిసి బానోతు కొండ



**బోనకల్ జూలై 24 (అఖండ భూమి న్యూస్):** బోనకల్ మండల కేంద్రంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బోనకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యా వ్యవస్థలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. కోట్లాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో పరీక్షలకు సిద్ధమవుతుంటే పేపర్ లీకేజీల వల్ల వారి కష్టం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే వారిని ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని, జాతీయ స్థాయి పరీక్షల్లో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి యువతలో నమ్మకాన్ని పెంపొందించాలని కోరారు.విద్యార్థుల శ్రమకు తగిన గౌరవం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, విద్యా వ్యవస్థను రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.

## పేపర్ లీక్ లపై కఠిన చర్యలకు వీలుగా బిల్లు తీసుకురానున్న కేంద్రం..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 24 (అఖండ భూమి న్యూస్):** వచ్చేవారమే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామన్న ప్రధాని నరేంద్ర మోదీ. అర్ధరాత్రి ఎక్స్ వేదికగా వీడియో సందేశంలో వెల్లడించిన ప్రధాని మోదీ. నవెల్ కేంద్ర క్యాబినెట్ భేటీలో బిల్లు ముసాయిదాపై చర్చ, తుది నిర్ణయం తీసుకుంటున్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, కఠిన శిక్షణ నిబంధనల ముసాయిదాపై చర్చ. క్యాబినెట్ సహచరుల సూచనల తరువాత బిల్లుకు తుదిరూపం. వీలైనంత త్వరగా బిల్లు ఆమోదానికి ప్రయత్నిస్తామన్న ప్రధాని మోదీ.

## నాలుగు వేల ఈతముక్కల నాటిన ఎక్సైజ్ అధికారి ముకుందా రెడ్డి..!





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామరెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి శ్రీ ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు రాఘవపూర్ గ్రామం లో ముకుందరెడ్డి ఆధ్వర్యంలో 4000 ఈతమొక్కలు నాటారు. ఇందులో కామారెడ్డి సొసైటీ నెంబర్ 1 గ్రూపు వారు 2000 మొక్కలు, సొసైటీ నెంబర్ 2 గ్రూపు 2000 మొక్కలు నాటారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటి పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని , ఈత మొక్కలు తాటి మొక్కలు పర్యావరణానికి తోడ్పడడమే కాకుండా గీత కార్మికుల వృత్తికి జీవనోపాధి కూడా అందిస్తాయని ఆయన తెలిపారు. అలాగే కామారెడ్డి ఏపీవో అన్నపూర్ణ మాట్లాడుతూ. ఒక్కొక్క మొక్కపరిరక్షణ కోసం ఐదు రూపాయలు కేటాయిస్తారు. అందరూ తమ వంతు బాధ్యతగా మొక్కల సంరక్షణకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినీల నరేష్ , ట్రైనింగ్ ఏ ఈ ఏస్ అరుణ్ చంద్ర , ఎక్సైజ్ సీఐ లు సంపత్ కృష్ణ ,సుందల్ సింగ్ ,ఎస్సైలు విక్రమ్ కుమార్, శ్రీనివాస్, రచన , పంచాయతీ సెక్రెటరీ మాధవి లత, గౌడ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, జీవన్ గౌడ్ ,చంద్ర గౌడ్, నారా గౌడ్, గోపి గౌడ్, శ్రీధర్ గౌడ్ ,రమేష్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాన్ ,ఫరీద్ కానిస్టేబుల్స్ మునావర్ గోరి, పవన్, బాబు ,శరత్ ,దినేష్ అమృత్ రెడ్డి ,రాజు ,శంకర్ ,వందన ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే భర్తరఫ్ చేయాలి




**బెల్లంపల్లి జూలై 24 (అఖండ భూమి న్యూస్):** వామపక్ష విద్యార్థి సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా విద్యాసంస్థల బంద్ ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, యంసిపిఐ(యూ)పార్టీ జిల్లాకార్యదర్శి పసులేటి వెంకటేష్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్,ఎస్.ఎఫ్.ఐ నాయకులు అభిషేక్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ...దేశ విద్యార్థుల,యువత రక్తం చూడటమేనా దేశభక్తి? అని,విద్యార్థి ఉద్యమాలపై దమనకాండను వెంటనే నిలిపివేయాలని, దేశంలో బీజేపీ ప్రభుత్వం బ్రిటీష్ పాలనను తలపించే విధంగా వ్యవహరిస్తోందని, ప్రజాస్వామ్య హక్కులకోసం పోరాడుతున్న విద్యార్థులు,యువతపై నిర్బంధ చర్యలు ఖండనీయమని,ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులు,యువతపై జరిగిన లాఠీచార్జీ,బాష్పవాయువు ప్రయోగం, దాడులు చేయడం సిగ్గు చేటని,విద్యార్థి,యువతపై జరిగిన దాడులకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని, న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌లో కొనసాగుతున్న విద్యార్థి ఉద్యమానికి సంఘీభావంగా,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వామ పక్ష విద్యార్థి సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా విద్యా సంస్థలను బంద్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యూ),ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్,పిడిఎస్యుఎస్ఎఫ్ఐ నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి



**బెల్లంపల్లి జూలై 24 (అఖండ భూమి న్యూస్):** సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు పాత జీతాలు మాదిరిగానే కొనసాగించాలని కోరుతూ సిఐటియు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అబ్బోజు రమణ సిఐటియు జిల్లా నాయకులు చల్లూరి దేవదాస్ దగం రాజారాం మాట్లాడుతూ..బెల్లంపల్లి మునిసిపాలిటీలో పనిచేస్తున్న కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు పాత జీతాలను మాదిరిగానే కొనసాగించాలని కోరుతూ బెల్లంపల్లి మున్సిపాల్టీలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుండి చలిచాలని జీతాలతో పని చేస్తున్నారు గత ప్రభుత్వాలు కార్మికులకు జీతాలు పెంచడం జరిగింది.దాన్ని ఇప్పుడు ప్రభుత్వం కార్మికుల జీతాలు తగ్గించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి అందువల్ల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కంప్యూటర్స్ డ్రైవర్ అలాగే ఇతర కార్మికుల యొక్క పాత జీతాల మాదిరిగానే కొనసాగించాలని కోరుతున్నామన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కి మెమోరడం ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు అబ్బోజు రమణ,దగం రాజారాం,చల్లూరి దేవదాస్,పి.సుమన్ కమల్ భగత్ శంకర్ ప్రభాకర్ వెంకటేష్ నాగరాజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బీజేపీ అడ్డంకి కాదు, దొంగ బిల్లులకే బీజేపీ అడ్డంకి..!

కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ ఒకటే..

గత ఎజెండాలో అనేక అంశాలు అవినీతికి పాల్పడే విధంగా ఉన్నాయి..

కామారెడ్డి లో చైర్మెన్ సార్ లేదు చైర్మెన్ మేడం మాత్రమే ఉంది..

గడువు పూర్తి అయినప్పటికీ తాయ్ బజార్ పేరిట వసూళ్లు చేస్తున్నారు..

మున్సిపల్ సిబ్బందికి ఇచ్చే పనిముట్ల విషయంలో 8 లక్షల రూపాయల స్కాం జరిగింది..

అవినీతి పై విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కి పిర్యాదు చేస్తాం..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 24 (అఖండ భూమి న్యూస్):**



కామారెడ్డి మున్సిపల్ లో జరుగుతున్న అవినీతి అక్రమాల గురించి బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ కామారెడ్డి లో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ ఒక్కటే పంపకాలలో భాగంగా ఒకరు చైర్మెన్, ఇంకొకరు వైస్ చైర్మెన్ పదవులను, ఒకరు 3 కో ఆప్షన్ ఇంకొకరు ఒక కో ఆప్షన్ పదవులను తీసుకున్నారని, వాళ్ళకి పంపకాలలో ఇబ్బందులు అయి నిన్న మున్సిపల్ సమావేశాన్ని వాయిదా వేశారు తప్ప బీజేపీ అడ్డుకోలేదని అన్నారు. అభివృద్ధికి బీజేపీ అడ్డంకి కాదు, దొంగ బిల్లులకే బీజేపీ అడ్డంకి అని అన్నారు. గత ఎజెండాలో అనేక అంశాలు అవినీతికి పాల్పడే విధంగా ఉన్నాయి అని అప్పుడు సమావేశంలో ఆమోదించనీ బిల్లులను మల్లి ఎజెండాలో పెట్టీ ఆమోదం కోసం ప్రయత్నం చేస్తే బీజేపీ అడ్డుందని అన్నారు. కామారెడ్డి లో చైర్మెన్ సార్ లేదు చైర్మెన్ మేడం మాత్రమే ఉంది అని ఒకాయన చైర్మెన్ సార్ నీ ఫోన్ చేస్తున్నారట ఆది తప్పు అని అన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే భయపడి ఇవ్వొద్దు అని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు వస్తె న్యాయం చేస్తామని అన్నారు. గడువు పూర్తి అయినప్పటికీ తాయ్ బజార్ పేరిట ఇష్టం ఉన్నట్టు వసూళ్లు చేస్తున్నారు అని, వాళ్ళు వసూళ్లు మానేయాలని అన్నారు. మున్సిపల్ సిబ్బందికి ఇచ్చే పనిముట్ల విషయంలో 8 లక్షల రూపాయల స్కాం జరిగిందనీ టెండర్ పిలవకుండా కొనుగోలు చేశారని ఆరోపించారు. మోటార్లు పాడైన, చెత్త బండి పాడైన, చెత్త ట్రాక్టర్ పాడైన పట్టించుకునే నాథుడే లేదని కేవలం బిల్లులు లేపడం, వసూళ్ల చేయడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేదని అన్నారు. మున్సిపల్ అధికారులు చెల్లించిన బిల్లుల విషయంలో జరిగిన అవినీతి పై విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కి పిర్యాదు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోదీపై అమెరికా భారీ కుట్ర..!

తుపాకులు పేలని కురుక్షేత్రం: భారత సార్వభౌమత్వంపై అదృశ్య యుద్ధం!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 24 (అఖండ భూమి న్యూస్);** నెత్తురు చుక్క చిందించని సరికొత్త రణరంగానికి ప్రపంచం వేదికవుతోంది. ఇది సరిహద్దుల్లో సైనికుల మధ్య సాగే పోరు కాదు... ప్రపంచాన్ని తన గుప్పిట్లో పెట్టుకోవాలనుకునే అగ్రరాజ్యపు అహంకారానికి, ఎవరికీ తలవంచని నవ భారత ఆత్మగౌరవానికి మధ్య రగులుతున్న ఆధిపత్య సంగ్రామం! ఆధునిక కాలంలో ప్రభుత్వాలను కూలదోయడానికి యుద్ధ ట్యాంకులు, క్షిపణులు అవసరం లేదు. ఆర్థిక ఆంక్షల ఉచ్చు, విషపూరితమైన డేటా, సోషల్ మీడియాలో ట్రెండింగ్ హ్యాష్‌టాగ్‌లు ఉంటే చాలు. సరిగ్గా ఇదే "ఆధునిక సైనిక తిరుగుబాటు" వ్యూహాన్ని ఇప్పుడు భారతదేశంపై ప్రయోగిస్తున్నారు. మోదీ వర్సెస్ అమెరికాగా మారిన ఈ ప్రచ్ఛన్న యుద్ధం వెనుక కళ్లు బైర్లు కమ్మే అంతర్జాతీయ కుట్ర దాగి ఉంది. ఈ కక్ష ఈనాటిది కాదు. భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దెబ్బకు పాకిస్థాన్ రహస్య అణు స్థావరాల బండారం బట్టబయలైనప్పుడే అగ్రరాజ్యపు అహంకారం నిలువునా దెబ్బతింది. దానికి తోడు, భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తానే కుదిర్చానని డొనాల్డ్ ట్రంప్ పదే పదే ప్రగల్భాలు పలికినా, భారత్ ఆ అసత్యాలను నిర్మొహమాటంగా ఖండించింది. అమెరికా వ్యూహాత్మకంగా తెరపైకి తెచ్చిన 'మినీ వాణిజ్య ఒప్పందం' దేశ సార్వభౌమ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని గ్రహించిన మోదీ సర్కార్, దాన్ని నిర్ద్వంద్వంగా తిరస్కరించి వారి ఆధిపత్యానికి అడ్డుకట్ట వేసింది. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ మెరుపుదాడులు, ఆర్టికల్ 370 రద్దు.. వీటికి తోడు రష్యా, ఇరాన్ వ్యవహారాల్లో అమెరికా కనుసన్నల్లో మెలగకుండా, ఎవరికీ తలొగ్గని స్వతంత్ర విదేశాంగ విధానాన్ని భారత్ అవలంబిస్తుండటం వారి కంటిలో నలుసులా మారింది. ఈ అక్కసుతోనే అమెరికా ఆర్థిక దాడికి దిగింది. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నారనే కుంటి సాకుతో, భారతీయ ఉత్పత్తులపై ఏకంగా 50 శాతం భారీ సుంకాలను విధించి ఆర్థిక దిగ్బంధనానికి తెరతీసింది. కానీ, ప్రపంచంలోనే అత్యధికంగా రష్యా చమురును కొల్లగొడుతున్న చైనాపై మాత్రం ఎలాంటి సుంకాలూ విధించకపోవడం వారి ద్వంద్వ వైఖరికి నిలువెత్తు నిదర్శనం. ఇదేంటని నిలదీస్తే, అమెరికా నేతలు నీళ్లు నమలడం వారి కపట నాటకానికి అద్దం పడుతోంది. బయట నుంచి ఆర్థిక దాడులు చేస్తూనే, దేశం లోపల అంతర్గత విధ్వంసానికి బీజాలు వేశారు. పొరుగున ఉన్న పాకిస్థాన్‌లో ఇమ్రాన్ ఖాన్‌ను, బంగ్లాదేశ్‌లో షేక్ హసీనాను ఏ అదృశ్య శక్తులైతే కుట్రపూరితంగా గద్దె దించాయో సరిగ్గా అదే ఫార్ములాను ఇప్పుడు భారత్‌లో అమలు చేయాలని చూస్తున్నారు. దేశంలో అకస్మాత్తుగా అల్లర్లు చెలరేగడానికి ముందు ఒక ప్రముఖ ప్రతిపక్ష నాయకుడు అత్యంత గోప్యంగా విదేశాల్లో జరిపిన రహస్య పర్యటనలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. గతంలో సీఏఏ (సి ఏ ఏ) వ్యతిరేక ఆందోళనలు, రైతుల నిరసనలను బాహ్య శక్తులు హైజాక్ చేసి దేశాన్ని అస్థిరపరచాలని చూసినా ఆ కుట్రలు బెడిసికొట్టాయి. పాత ప్లాన్లు విఫలం కావడంతో, ఇప్పుడు "ఓటర్ల జాబితాలో నకిలీ ఓట్లు ఉన్నాయి" అనే అత్యంత ప్రమాదకరమైన, విషపూరితమైన ప్రచారాస్త్రాన్ని సంధించారు. బీజేపీకి వెన్నెముకగా ఉన్న హిందూ ఓటు బ్యాంకును ఛిన్నాభిన్నం చేయడమే ఏకైక లక్ష్యంగా, కేవలం 'హిందూ పేర్లను' మాత్రమే ఎంచుకుని, వక్రీకరించిన తప్పుడు డేటాను వ్యూహాత్మకంగా లీక్ చేశారు. బీజేపీ అత్యంత స్వల్ప మెజారిటీతో గెలుపొందిన బెంగళూరు సెంట్రల్ లాంటి స్థానాలపైనే గగ్గోలు పెడుతున్న వీరు, కాంగ్రెస్‌కు లబ్ధి చేకూర్చిన ధూలే లాంటి స్థానాల గురించి మాత్రం కిక్కురుమనరు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో గెలిచినా సరే, ఆ తీర్పును "దొంగిలించబడిన విజయం"గా ముద్రవేసి, ఎన్నికల ప్రక్రియపైనే ప్రజల్లో నమ్మకం సడలిపోయేలా చేయడమే వీరి అసలు అజెండా. వాస్తవాలతో ఏమాత్రం సంబంధం లేకుండా, పెయిడ్ ఇన్ఫ్లుయెన్సర్ల వీడియోలు, పక్షపాత టీవీ డిబేట్లతో ఒక 'భ్రమల వలయాన్ని' ఈచో చాంబర్ సృష్టించి, ప్రజల ఆలోచనా విధానాన్ని కలుషితం చేస్తున్నారు. ఓట్లు దొంగిలించారని గొంతు చించుకుంటున్న ఏ ఒక్క నాయకుడూ ఇప్పటివరకు ఆధారాలతో సహా కోర్టు మెట్లు ఎక్కలేదు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎన్నికల




మోసాలపై దుష్ప్రచారం చేయడం ద్వారా, దేశంలో ఒక శాశ్వత అభద్రతా భావాన్ని సృష్టించి, రాజ్యాంగ వ్యవస్థల పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని సమూలంగా నాశనం చేయాలన్నది వీరి కుట్ర. అమెరికా టారిఫ్ వార్ ప్రకటించడం, ఇక్కడ ఓటర్ల జాబితా డ్రామా తెరపైకి రావడం.. ఈ రెండూ కేవలం వారం రోజుల వ్యవధిలోనే జరగడం చూస్తుంటే, దీని వెనుక ఎంత పెద్ద అంతర్జాతీయ కుట్ర దాగి ఉందో ఇట్టే అర్థమవుతోంది. ముగింపుగా చెప్పాలంటే, ఇవన్నీ ఏవో కాకతాళీయంగా జరుగుతున్న పరిణామాలు కావు. ఇది పక్కా ప్రణాళికతో జరుగుతున్న 'ప్రభుత్వ మార్పిడి' కుట్ర. ఈ అంతర్జాతీయ కుట్ర గనక సఫలమైతే, విదేశీ శక్తుల జోక్యంతో సార్వభౌమ ప్రభుత్వాన్ని కోల్పోయిన మూడో దేశంగా భారత్ చరిత్రకెక్కుతుంది. తుపాకులు లేని ఈ నయా సామ్రాజ్యవాద యుద్ధంలో అప్రమత్తంగా ఉండి, దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉంది. మేలుకో భారతీయుడా..

# కార్మికుల శ్రమతో పాలకులకు సంపద -- కార్మికులకు మాత్రం ఆకలి వేతనాలా:జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్

జూలై 30, 31 మహాధర్నాలను విజయవంతం చేయండి

గణే నాయక్ భవన్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన సీఐటీయూ నాయకులు



**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) జూలై 24 (అఖండ భూమి న్యూస్):** దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తున్నాయని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని సీఐటీయూ నాయకులు తీవ్రంగా విమర్శించారు. కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని, అందుకే జూలై 30, 31 తేదీలలో అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ గణే నాయక్ భవన్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ శాఖల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, 71 షెడ్యూల్ పరిశ్రమల కార్మికులు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ స్కీమ్ వర్కర్లు, ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న ఉద్యోగులు దశాబ్దాలుగా కనీస హక్కులకు కూడా నోచుకోకుండా పనిచేస్తున్నారని అన్నారు. గత 18 సంవత్సరాలుగా 71 షెడ్యూల్ పరిశ్రమల కార్మికుల కనీస వేతనాలను ప్రభుత్వం సవరించకపోవడం కార్మికులపై జరుగుతున్న బహిరంగ అన్యాయమని పేర్కొన్నారు. ఇదే కాలంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తమ వేతనాలు, భత్యాలు పలుమార్లు పెంచుకున్నారని, కానీ దేశ సంపదను సృష్టించే కార్మికులకు మాత్రం కనీస జీవన వేతనం కూడా ఇవ్వడానికి ప్రభుత్వాలు సిద్ధంగా లేవని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, విద్యుత్, విద్య, వైద్యం, రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగి కార్మిక కుటుంబాల జీవనం సంక్షోభంలో పడిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వాలు వేతనాలు పెంచకుండా కార్మికులను చౌక శ్రమగా ఉపయోగించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. జూలై 30న ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, 71 షెడ్యూల్ పరిశ్రమల కార్మికులు పెద్దఎత్తున పాల్గొని కనీస వేతనాల సవరణ, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్ హక్కుల కోసం గళమెత్తాలని పిలుపునిచ్చారు. జూలై 31న అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన, శానిటేషన్, మెప్మా ఆర్పీలు, వెలుగు వీఓఏలు, ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న ఉద్యోగులు సహా అన్ని స్కీమ్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని కోరారు. అంగన్వాడీ ఉద్యోగులపై యాప్‌ల పేరుతో అదనపు పనిభారం మోపడం, ఆశ వర్కర్లతో సంబంధం లేని పనులు చేయించడం, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలు, శానిటేషన్ వర్కర్లకు నెలల తరబడి వేతనాలు నిలిపివేయడం, మెప్మా ఆర్పీలు, వెలుగు వీఓఏల ఉద్యోగ భద్రతను దెబ్బతీసే చర్యలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలి. సంవత్సరాలుగా రైతులకు సేవలందిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేస్తున్న ఉద్యోగులను అనిశ్చితిలో ఉంచడం తగదని, వారి సేవలను గుర్తించి శాశ్వత ఉద్యోగ భద్రత, గౌరవప్రదమైన వేతనాలు, సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లందరికీ నెలకు రూ.26,000 కనీస వేతనం, కాంట్రాక్ట్--ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతన సవరణ, 71 షెడ్యూల్ పరిశ్రమల కార్మికులకు సవరించిన కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. "హక్కులు ఎవరూ దానం చేయరు... పోరాడితేనే సాధించుకోవాలి. కార్మికులు ఐక్యంగా ఉద్యమిస్తేనే ప్రభుత్వాలు దిగివస్తాయి. ప్రతి కార్మికుడు తన సహచర కార్మికుడిని వెంట తీసుకొని జూలై 30, 31 తేదీల్లో జరిగే మహాధర్నాల్లో పాల్గొని ప్రభుత్వాలకు గట్టి హెచ్చరిక పంపాలి. కార్మికుల ఐక్యతే మన బలం -- పోరాటమే మన మార్గం." అని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.వి. నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాలతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగమణి, కార్మికులు నీరజ, యశోద తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ వెలికితీతకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ దోహదం-ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

విద్యార్థులు పోటీ తత్వంతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి..

పెద్దనాపల్లి మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో ఎంపీపీ బుజ్జి



**ఏలేశ్వరం, జూలై 24 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్‌లో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.విద్యార్థినీ,విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటపాటలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి,నైపుణ్యాలు,అభివృద్ధిపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెరుగుతుందన్నారు.విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, (విద్యార్థులు సమన్వయంతో ముందుకు సాగితే విద్యార్థుల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని అన్నారు.విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ,ఎంఈఓ అబ్బాయి,నాయకులు బుద్ధ ఈశ్వరరావు,సుంకర సత్యనారాయణ,కొప్పుల బాబ్జి,పాఠశాల ఉపాధ్యాయులు,కూటమి నాయకులు,కార్యకర్తలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి దేవిఅమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమం శాకంబరి అలంకారం




**అనంతపురం ( ఎబి నెట్వర్క్ )జూలై 24 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం కి చెందిన సాయి ట్రస్ట్‌లి ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగనున్న ఒడిబియ్యం, శాకంభారీఅలంకారం ఫస్ట్ రోడ్ లోని దేవాంగ భవన్ శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయంలో కార్యక్రమంఅమ్మ వారికి 19వారం ఘనంగా జరిగింది. దాదాపు 108 కేజీల వివిధ రకాల కూరగాయలు ఆకూరలతో అమ్మవారిని శాకంబరీ అలంకారంలో పూజలు నిర్వహించారు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం ఆషాఢ మాసంలో రెండవ శుక్ర పురస్కరించుకొని శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి శాకంబరి అలంకారం చేసిఒడి బియ్యం,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓడి బియ్యం పెట్టినారు. ఆషాడ మాసంలో కేవలం అమ్మవారి మాత్రమే ఒడిబియ్యం కార్యక్రమం ఉంటుంది మహిళలకు ఉండదు 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు .ఆలయ నిర్వాకులు జయశంకర్ ,చిదంబరం, కరియప్ప స్వామి కార్యక్రమాన్ని శాస్త్రోతంగానిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి, అవోపా మహిళా ప్రెసిడెంట్ గూడూరు అనురాధ , దేవాంగ సంఘం కమిటీ సభ్యులుసాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర,నరేష్, శ్రేయ భువన,శ్యామల. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమ్మేళనా కార్యక్రమం





**పుల్లలచెరువు జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుల ఎం లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగినది. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థుల సామర్థ్యాన్ని తల్లిదండ్రులకు తెలియజేసే కార్యక్రమాన్ని పాఠశాల వైపు ఒకసారి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది దానిలో భాగంగా మీ పిల్లలు పాఠశాల నుండి ఇంటికి వచ్చిన సమయంలో ఈరోజు మీ టీచరు ఏం చెప్పారు ఓ మార్క్ ఏమిచ్చారు. ఏమి రాసుకొని రమ్మన్నారు. అనిమీరు ప్రతిరోజు మీ పిల్లలను అడిగి తెలుసుకొని,మంచి నడవడిక నేర్చుకునే విధంగా చూడాలని అన్నారు. పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఇష్టపడి పాఠశాలకు రావాలి, ఇష్టంతో చదివితే నీకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. మండల కన్వీనర్ పోట్ల గోవిందు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైందని మంచి నడవడికతో ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని ఆయన అన్నారు. పయ్యాలప్రసాద్ మాట్లాడుతూ మేము చిన్నతనంలో మంచి ప్రవర్తన కలిగి బాగా చదువుకుంటే ఉన్నతమైన ఉద్యోగంలో ఈరోజు ఉండేవారిమని ఆయన అన్నారు, బోగోలు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం, బుక్స్, తల్లికి వందనం అనే కార్యక్రమాలు ఎన్నో విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం లక్ష్మీనారాయణ, పాఠశాల చైర్మన్ కే కృష్ణయ్య, మండల కన్వీనర్ పోట్ల గోవిందు, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, మాజీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, చనగ నారాయణరెడ్డి, ఉప్పల హనుమంతు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసనపల్లి బక్కయ్య, సీనియర్ ఉపాధ్యాయులు ఎం కోటేశ్వరరావు, కోటయ్య ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ





**దేవనకొండ జూలై 24 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కప్పట్రాల్లా, జిల్లేడు బుడుకల ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం "పేరెంట్స్ మీటింగ్ 4.0" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కప్పట్రాల్లా బొజ్జమ్మ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

**ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

**నాణ్యమైన విద్య:** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.

**నారా లోకేష్ గారి చొరవ:** విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి నిరంతర పర్యవేక్షణ వల్ల విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి.

**అంతర్జాతీయ శిక్షణ:** ఉపాధ్యాయులకు సింగపూర్ వంటి దేశాల్లో ఆధునిక బోధనా పద్ధతులపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం.

**సంక్షేమ పథకాలు:** "తల్లికి వందనం" ద్వారా ఆర్థిక చేయూతతో పాటు, విద్యార్థులకు పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తల్లికి వందనం.. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా-పోల్నాటి భగవాన్

### ప్రత్తిపాడు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కృషి అభినందనీయం

### చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్‌లకు కృతజ్ఞతలు..

### టీడీపీ ప్రత్తిపాడు మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పోల్నాటి భగవాన్



**ప్రత్తిపాడు, జూలై 24 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమమని టీడీపీ ప్రత్తిపాడు మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పోల్నాటి భగవాన్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు.పేద,మధ్యతరగతి కుటుంబాలపై విద్యాభారాన్ని తగ్గించి ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపడుతున్నారని కొనియాడారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు."తల్లికి వందనం" ద్వారా అర్హులైన తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందన్నారు.ప్రతి అర్హ కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోల్నాటి భగవాన్ సూచించారు.

## జీఓ 396 రద్దు చేయాలని ప్రత్తిపాడు దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

### ఐదో రోజుకు చేరిన నిరసన.. --వెలవెలబోతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



**ప్రత్తిపాడు, జూలై 24 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్ కార్యక్రమం ఐదో రోజుకు చేరింది.జీఓ నెంబర్ 396ను రద్దు చేయాలంటూ దస్తావేజు లేఖర్లు నిరవధిక నిరసన చేపట్టడంతో కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లావాదేవీలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్లు కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో సంస్కరణల పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 396తో తమ ఉపాధికి ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.పీపీపీ విధానం అమల్లోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 లక్షల కుటుంబాలు ప్రభావితమవుతాయని పేర్కొన్నారు.ప్రైవేట్ రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ద్వారా జరిగే ప్రతి దస్తావేజు లావాదేవీపై అదనంగా రూ.2 వేల రుసుము వసూలు చేసే అవకాశం ఉందని,దీనివల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందని తెలిపారు.తక్షణమే జీఓ 396ను రద్దు చేయాలని,ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నెల 31 వరకు పెన్‌డౌన్ కార్యక్రమం కొనసాగుతుందని సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షుడు పంచదార్ల నాగేశ్వరరావు,ఉపాధ్యక్షుడు అత్తి ఉమా మహేశ్వరరావు,లేఖర్లు చిలకమర్తి వెంకటరమణ,మదినే వెంకన్న దొర, సింగిలిదేవి సత్యనారాయణ,పంచదార్ల రాంబాబు,బొబ్బర ప్రసాద్,అనిశెట్టి బెన్నయ్య దొర, నేతి వెంకటరమణ,శిడగం వెంకటరమణ,ఈర్లంక రాంబాబు,దొంగర రాంబాబు, సుంకర దుర్గ,వంగల సుందరి, లక్ష్మీరాయి దిడ్డి శ్రీనివాస్, కొమ్ములు ఆనంద్,బీమిరెడ్డి చంటి,దనేకుల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

### ఢిల్లీలో పార్లమెంటు మార్చ్ నిర్వహించిన విద్యార్థి,యువకులపై లాఠీఛార్జ్ అప్రజాస్వామికం.

### నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.

### ఎన్ టి ఎ సంస్థను రద్దు చేయాలి.

### నీట్ పరీక్ష లీకేజీ కారణంగా చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి.

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ డిమాండ్




**దేవనకొండ జూలై 24 (అఖండ భూమి న్యూస్):** నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఢిల్లీలో పార్లమెంటు మార్చ్ నిర్వహించిన విద్యార్థి,యువజనులపై లాఠీఛార్జ్ చేయడం అప్రజాస్వామికం నిదర్శమని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో విద్యా సంస్థల బంద్ నిర్వహించి, అనంతరం బస్టాండ్ సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్,డివైఎఫ్ఐ మండల కార్యదర్శులు శ్రీనివాసులు,భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్.శరత్ కుమార్ మాట్లాడుతూ, నీట్ (చీజుజు) పరీక్ష పేపర్ లీకేజ్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్ష లీకేజీ అంశంపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన విద్యార్థులపై, యువజనులపై పోలీసులు దాడి చేశారని ఆరోపిస్తూ, విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వినిపించుకునే బదులు వారిపై పోలీస్ భద్రత బలగాలతో బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు వందల సంఖ్యలో పేపర్ లీకేజీలు జరిగాయని, ఒక్కో ప్రశ్న పత్రాన్ని లక్షలాది రూపాయలకు అమ్ముకొని,జరిగినవన్నీ కూడా బిజెపి నేతల అన్నదండలతోనే జరిగాయని ఆరోపించారు. లక్షలాది మంది విద్యార్థులు కోచింగ్ లకు వేలాది రూపాయలు నెలల తరబడి సన్నద్ధమై ఉంటే, డాక్టర్లు కావాలనే కలను ఆదిలోనే అంతం చేశారని అన్నారు. గతంలో ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలను తీవ్రంగా విమర్శించిన ధర్మేంద్ర ప్రధాన్, నేడు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ విద్యార్థుల ఆందోళనలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు న్యాయం జరిగే వరకు, అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అంతేకాకుండా నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ కారణంగా చనిపోయిన 22 మంది విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చూపకపోతే నేటి బంద్‌తోనే తమ ఉద్యమం ముగిసిపోదని, మా న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించే వరకు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టే చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మధు,నాయకులు రెహమాన్, విజయ్, మహేంద్ర,డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు నరేంద్ర,సహాయ కార్యదర్శి రంగస్వామి, నాయకులు రాజు,శివ,రమేష్, ఏఐవైఎఫ్ నాయకులు రవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేటేరు జడ్పీ హై స్కూల్‌లో జిల్లా స్థాయి తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

### (మెగా P.T.A. 4.0)






**రేపల్లె జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పేటేరు జడ్పీ హై స్కూల్ నిర్వహించిన జిల్లా స్థాయి తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా.ా.ఐూ. 4.0) శ్రద్ధార్వంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్, డీఈవో సింగ్ శ్రీనివాస్ తదితర ప్రతినిధులు హాజరయ్యారు. సభలో మంత్రి సత్య ప్రసాద్ ఒక తరగతి గదిలోకి వెళ్లి చిన్నారులతో నేరుగా మాట్లాడారు. ఆయనప్పటికే పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించటమే కాకుండా ప్రతి విద్యార్థి శ్రేయస్సు, అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినదని, విద్యాబోధనల నాణ్యత అలాగే విద్యార్థుల ప్రగతిని మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఉష్ణ స్నేహపూర్వక సంభాషణ ద్వారా పాఠశాల-గృహ భాగస్వామ్యం మరింత బలోపేతం చేయవలసిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. ఇదే సందర్భంగా రేపల్లె ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో ప్రత్యేక ప్రతిభ గల మరియు మానసిక దివ్యాంగులైన పిల్లలకు విద్య మరియు శిక్షణ అందించడానికి రూ.29.30 లక్షల నిధులతో ఈ నూతన భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ గారితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ కేంద్రాలలో: శారీరక సమస్యలున్న పిల్లలకు నిపుణుల వద్ద ఫిజియోథెరపీ అందించడం, మాటలు సరిగా రాగోని పిల్లలకు ప్రత్యేక స్పీచ్ థెరపీ సదుపాయం, ఆటపాటలతో కలిపిన సరళమైన అభ్యాస పద్ధతుల ద్వారా ప్రత్యేక విద్య అందించడం, మానసికంగా దివ్యాంగులైన పిల్లల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయటం అన్నీ సమగ్రంగా నిర్వహించబడుతున్నాయి. ప్రాంతీయ అధికారులు, విద్యా నిపుణులు మరియు సామాజిక భాగస్వామ్యంతో కలిసి ఈ భవిత కేంద్రాలు పిల్లల సామర్థ్యాన్ని వెలికితీయడానికి, వారికి సాధారణ సమాజంలో స్వతంత్రంగా జీవించగల ఫలితకరమైన సాధనాలను కల్పించడానికి ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన దశలలో ఒకటని మంత్రి, కలెక్టర్ అందరూ హైలైట్ చేశారు. దివ్యాంగులైన పిల్లల భవిష్యత్తు పట్ల పూర్తి భరోసా కలిగించే విధంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని వివరించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానాధ్యాపక, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, విద్యా వేత్తలు పాల్గొన్నారు.

# ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి విజన్ ప్రణాళిక

### మంత్రులు, అధికారులతో తెర్నేకల్ వెంకప్ప కీలక భేటీలు



**దేవనకొండ జూలై 24 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ తెర్నేకల్ వెంకప్ప విజయవాడలో పలువురు రాష్ట్ర మంత్రులు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహించారు.

**సమావేశాల వివరాలు:**

తాగునీరు, రహదారుల రోడ్‌మ్యాప్: ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా ఈఎన్‌సీ అధికారులతో సమావేశమై నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక, రహదారుల నిర్మాణ పనులపై సమీక్ష జరిపారు. త్వరలోనే యాక్షన్ ప్లాన్ ఖరారు కానుంది.

**సాగు, తాగునీటి పరిరక్షణ:** జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడును కలిసి పొట్లపాడు--తెర్నేకల్ హంద్రీ కాలువలో అక్రమ ఇసుక తవ్వకాలు, ఆక్రమణలు మరియు చెట్లు-పొదలను తొలగించి, సాగు-తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని వినతిపత్రం అందజేశారు.

**చారిత్రక వారసత్వ పరిరక్షణ:** పర్యాటక ఉ సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్‌ను కలిసి 1801 నాటి "తెర్నేకల్ పోరాట చరిత్ర" మరియు స్వాతంత్ర్య సమరయోధుడు ముత్తుకూరు గౌడప్ప గారి త్యాగాలను వివరించారు. తెర్నేకల్ గ్రామాన్ని పర్యాటక, సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు.

**సంస్థాగత బలోపేతం:** పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్‌తో భేటీ అయి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. ఆలూరు నియోజకవర్గాన్ని ప్రత్యక్షంగా సందర్శించాలని మంత్రి గారిని ఆహ్వానించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా, ఎన్డీఏ ప్రభుత్వ సమన్వయంతో ఆలూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తానని తెర్నేకల్ వెంకప్ప ఈ సందర్భంగా తెలిపారు.

# సాయి హర్ష కంప్యూటర్ ఎంబ్రాయిడరీ ఉ మగ్గం వర్క్స్ ప్రారంభం

### పీఎంఈజీపీ పథకంతో స్వయం ఉపాధి ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబనకు నూతన అవకాశాలు.

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్.





**రేపల్లె జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పేటేరు గ్రామంలో మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు దోహదపడే కొత్త పరిశ్రమాత్మక యూనిట్ 'సాయి హర్ష కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మగ్గం వర్క్స్' ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, స్థానిక మండలి ప్రతినిధులు, డ్వాక్రా సంఘం నాయకులు మరియు గ్రామస్తులు భారీగా హాజరయ్యారు. ఘన కార్యక్రమంలో మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ: పీఎంఈజీపీ పథకం ద్వారా రూ.10 లక్షల రుణం మరియు రూ.3.50 లక్షల సబ్సిడీని ఈ యూనిట్ స్థాపనకు తిరిగి అందించినదిగా తెలిపారు. ఈ తరహా చిన్నపాటి ఉత్పత్తి సంస్థలు గ్రామీణ మహిళలకు స్థిర ఆదాయం, స్వీయవ్యవసాయం అవకాశాన్ని కలిగిస్తాయని, ప్రభుత్వం ఇచ్చే పథకాలను సమర్థంగా వినియోగించుకుని మరిన్ని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన ఆశ వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మాట్లాడుతూ: ప్రభుత్వం చేపట్టిన ఉపాధి పథకాలు గ్రామీణ ఆర్థిక స్థితిగతులను మార్చే సామర్థ్యం కలిగి ఉన్నాయని, ప్రాంతీయ యువత, మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్థానిక సమూహాల సహకారంతో ఈ యూనిట్‌లో అఖండ శిక్షణ, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు.

యూనిట్ ప్రత్యేకతలు: వ్యవసాయ నివాసులలో మహిళల సాధికారతకు కేంద్రం: కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, మగ్గం పనుల ద్వారా స్థానిక వస్త్ర పరిశ్రమకు నూతన వర్తక అవకాశాలు.

ఆర్థిక సహాయం: పీఎంఈజీపీ కింద రూ.10,00,000 రుణం మరియు రూ.3,50,000 సబ్సిడీని వినియోగించి యంత్రాలు, మెటీరియల్, మొదటి ఇన్వెంటరీ కొరకు వ్యయం.

**శిక్షణ మరియు మార్గదర్శకత్వం:** డ్వాక్రా సంఘం ఆధ్వర్యంలో సాంకేతిక శిక్షణ, బిజినెస్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్ సలహాలు అందించబడతాయి.

**ఉపాధి సృష్టి:** ఇక్కడ కనీసం ఞ (పెట్టుబడిని ఆధారపడి, స్థానిక అవసరాల ప్రకారం) మంది మహిళలకు నిరంతర ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని నిర్వాహకులు భావిస్తున్నారు.

**మార్కెట్ సంభంధం:** స్థానిక మార్కెట్లు, పుట్టిన ప్రదేశ నైపుణ్యాల వాణిజ్య నుంచి ఆన్‌లైన్ పంపిణీ వరకు విస్తృత మార్కెట్ అవకాశాలు.

**ప్రాజెక్టు ప్రయోజనాలు:**

**మహిళలకు ఆర్థిక స్వావలంబన:** స్థిర ఆదాయ మార్గం, కుటుంబాభివృద్ధికి సహకారం.

**తక్కువ పెట్టుబడితో పెద్ద ప్రభావం:** చిన్న సమూహాల్లో పెట్టుబడి చేస్తూ స్థిరమైన ఉపాధి.

**సమైక్యత మరియు సామాజిక మార్పు:** గ్రామీణ మహిళల మధ్య సామరస్యం, స్వీయ సహకార బలోపేతం.

**స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు ప్రోత్సాహం:** వస్త్రపరిశ్రమల్లో స్థానిక కతి మరియు డిజైన్స్ ద్వారా మార్కెటింగ్ విస్తారం.

**స్థానిక ప్రతినిధుల వ్యాఖ్యలు:** డ్వాక్రా సంఘం సభ్యురాలు కొఠారి సావిత్రి మాట్లాడుతూ ఈ యూనిట్ తమకు స్వయం ఉపాధి కలిగించే ముఖ్యమైన అవకాశమని, యువత, జశీశీతీఎవవశ్రీ తీసుకుని ఆర్థికంగా మెరుగవుతారని తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రతినిధులు, స్థానిక మహిళల సంఘాల మేనేజర్‌లు ఈ యూనిట్ స్థానిక ఆర్థిక వ్యవస్థకు చురుకైన యోగదానం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

**అనుకూలతలు మరియు భవిష్యత్తు దిశలు:** శిక్షణా శిబిరాలు, మీావీజు నెట్‌వర్కింగ్ ద్వారా ఎగుమతులకు ముందుకు తీసుకువెళ్లడం. స్థానిక కళాకారుల డిజైనింగ్ సామర్థ్యాన్ని ఉద్దీపన చేసి ప్రత్యేక బ్రాండ్ లేదా ఉత్పత్తి శ్రేణులు తయారు చేయడం. ప్రభుత్వ పథకాల వారీగా మరిన్ని నిధుల / గ్రాంట్లు సాధ్యమైతే ఏర్పాట్లు విస్తరించడం ఖాయమని తెలియజేశారు.

అఖండ భూమి
శనివారం 16-04-2025

# లక్ష్యసాధనకు సంకల్పంతో చదవాలి

సీఐ నాగరాజు, డీఐఈఓ భీమశంకరరావు.



**జి.మాడుగుల. జూలై 24 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు సంకల్పంతో ముందుకు సాగితే జీవితంలో అనుకున్న లక్ష్యాలను తప్పకుండా చేరుకోవచ్చని ఈగల్స్ టీమ్ సీఐ నాగరాజు, డీఐఈఓ ఎస్. భీమశంకరరావు అన్నారు. శుక్రవారం జి.మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా తల్లిదండ్రుల--ఉపాధ్యాయుల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పే మంచి సూచనలను ఆచరణలో పెట్టి విద్యలో రాణించాలని సూచించారు. సమాజానికి హానికరమైన గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి విద్యార్థి బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంచి విద్యతో పాటు మంచి విలువలను అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని తెలిపారు. అనంతరం కళాశాలలో ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను నగదు ప్రోత్సాహకాలతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరింత కృషి చేసి ఉన్నత ఫలితాలు సాధించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంసీ విశ్వనాథం, కళాశాల ప్రిన్సిపాల్ గౌరీప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు విజయకుమారి, పెసా కమిటీ మండలాధ్యక్షుడు రామకృష్ణ, సభ్యుడు చిన్నబాయి, అధ్యాపకులు బుల్లిరాజు, మోహన్‌బాబు, కుర్మారావు, వేణు, తిరుపతమ్మ, కళాశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు. పూజారి రామాలయం



**మాచవరం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి రామా నాయక్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామునే అభిషేకాల అనంతరం మధ్యాహ్నం భక్తుల దర్శనం ఉంటుందని. రాత్రికి దేవస్థానం ప్రాంగణంలో భజన కార్యక్రమాలతో పాటు భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేస్తామని ఆలయ పూజారి తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు

## ఘనంగా మహాకవి గుర్రం జాషువా 56వ వర్ధంతి కార్యక్రమం



**యర్రగొండపాలెం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం మండలం ఏపీ జెఎసి వర్క్ చార్జ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా గారి 56వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు డిప్యూటీ తాసిల్దార్ ఉప్పలపాటి విజయ భాస్కర్ మరియు ఏపీ ఎన్జీవో అధ్యక్షులు చేదురి రవికుమార్ ఆర్ అండ్ బి డివిజన్ అధ్యక్షులు ఏం సుబ్బయ్య రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు స్వామి కాలావత్ రాము నాయక్ తాళ్లూరి శివ దళిత నాయకులు ఆలేటి అనిల్ భాస్కర్ మరియు కొంతమంది ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని గుర్రం జాషువా గారి కాంక్ష విగ్రహానికి పూలమాలలు ఘనంగా అర్పించడం జరిగింది

## పిడికిటి వారిపల్లి జడ్పీహెచ్ హైస్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం





**పుల్లలచెరువు జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోనీ పిడికిటి వారిపల్లి పరిషత్ జడ్పీహెచ్ స్కూల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు అబ్బురపరిచాయి. విద్యార్థులతో స్ఫూర్తిని నింపేలా సాగిన వేడుకల్లో పాల్గొన్న తల్లిదండ్రులు సమావేశం నిర్వహణ పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు బంగారు భవిష్యత్ కు బాటలు వెస్తుంది అని.. మంచి నాణ్యమైన విద్యను అందిస్తుంది అని పిల్లలకు యూనిఫామ్, షూస్, బెల్ట్స్, ఇవ్వడం జరిగింది అని తెలిపారు. చదువుకష్టం తో కాకుండా ఇష్టం తో చదివి పాఠశాల కు, తల్లి తండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి అని అన్నారు. పిల్లలు చదువు పై దృష్టి పెట్టి చదివి తమలక్ష్యంవైపు అడుగులు వేయాలి అని పిల్లల తల్లి తండ్రులు తమ పిల్లల పై దృష్టి పెట్టాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొచ్చిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థను ఇతర రాష్ట్రా లకంటే మెరుగైన దిశగా ఉండడానికి అడుగులు వేస్తున్నారని, అందుకు తగ్గ అన్ని కార్యాచరణ రూపొందించారని ప్రజలందరూ కూడా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు.. కళాశాలలో కూడా విద్యార్థులకు డొక్కా సీతమ్మ పథకం కింద నాణ్యమైన భోజనం ఇతర వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాకర్ల కోటయ్య , మరియు ఎంపీడీవో మరియదాస్ ప్రధానోపాధ్యాయులు టీచర్స్ మరియు తొంట్ల మస్తాన్ రెడ్డి హై స్కూల్ చైర్మన్ నారు గాలిరెడ్డి జూ కోటేశ్వరరావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## స్కిల్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ పరికరాలను పరిశీలిస్తున్న

కోపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు

అప్పిరెడ్డి మాణిక్యం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా నాతవరం మండల కేంద్రంలో గల శ్రీ. పీఎం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పేరెంట్స్ మీటింగ్ కి హాజరైన నాతవరం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం పాఠశాలలో ఏర్పాటుచేసిన స్కిల్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ కి సంబంధించిన పరికరాలను పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో విద్యపై పెను మార్పులు తీసుకువచ్చారని వీటిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ టీడీపీ మండల కన్వీనర్ శెట్టి గోపి పాఠశాల సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మనం అభివృద్ధి చెందుతాం.. సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ ( యల్లమిల్లి సీఎం )





**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 24 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం యల్లమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లిదండ్రులు , ఉపాధ్యాయుల సమావేశం (మెగా పిటిఎం) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (య ల్లమిల్లి సీఎం) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హాజరైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే మనం అభివృద్ధి చెందుతామని, బాగా చదువుకుని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. అంతేకాకుండా ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను ఉపయోగించుకొని భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధించడమే లక్ష్యంగా చదువుకోవాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల పనితీరు నివేదికను మరియు గత సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో మండల అత్యుత్తమ ఫలితాలు సాధించిన విషయాలను తెలియజేశారు. రాబోవు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మద్దిపూడి వీర్రాజు, దేవిశెట్టి బాబ్జి, కలిపే శేషయ్య, హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

నేటి విద్యార్థులే రేపటి దేశంలిభవిష్యత్తు

కేజీబీవీ విద్యాలయం ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి





**పుల్లలచెరువు జూలై 24 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థిని.విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండి చదువు సంధ్యలతో పాటు సంస్కారం ముఖ్యం టెక్నాలజీని సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి భవి పౌరుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కాదు తల్లి తండ్రులు కూడా శ్రద్ధ చూపాలి. పుల్లలచెరువు మండలం కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి స్కూల్ చైర్మన్ ఆరే వెంకట్రావు ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో మెగా పేరెంట్స్- టీచర్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది మెగా తల్లిదండ్రుల -ఉపాధ్యాయుల సమ్మేళనకు ముఖ్య అతిథిగా స్కూల్ చైర్మన్ వెంకట్రావు మండల విద్యాశాఖ అధికారి ఎం వెంకట భాస్కర్, ఎం జె ఇందిరా ప్రసాద్,, పుల్లల చెరువు మండల టిడిపి అధ్యక్షుడు పోట్ల గోవిందు, సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య , శనగ నారాయణరెడ్డి , రెంటపల్లి సుబ్బారెడ్డి , పయ్యావుల ప్రసాద్ , గజ్వేలి భాస్కర్ , మేడికొండ లక్ష్మణ్ , ఉప్పల హనుమంతు రావు,మేడికొండరామారావు, ,ఈదియమ్మ నాయుడు ,ఎల్లయ్య , సేవ్య నాయక్, గోపాల్ నాయక్ కేశనపల్లి బొక్కయ్య , అంకరావు , భాషా , కూటమి నాయకులు హాజరయ్యారు విద్యార్థుల పట్ల తమకెంత బాధ్యత ఉంటుందో తల్లిదండ్రులకు అంతే బాధ్యత కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకుంటారని కస్తూర్బా గాంధీ ప్రధానోపాధ్యాయురాలు లిల్లీ ప్రకాష్ వాణి అభిప్రాయపడ్డారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ను శుక్రవారం కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థిని వారి తల్లిదండ్రులు వద్దకు చేర్చి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు . వారి నడవడిక ఆరోగ్యం అనే విషయాలపై కూలం కోసంగా తల్లిదండ్రులకు ఆయా క్లాస్ ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం తల్లిదండ్రుల్లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ రేయింబగళ్లు విద్యార్థుల అభివృద్ధికై కృషి చేస్తున్నామని విభజించారు. విద్యార్థులు కూడా అదే రీతిలో చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే చదివిన పాఠశాలకు పుట్టి పెరిగిన ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకు వస్తారని విద్యార్థులకు హితబోధ చేశారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదివే విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సదుద్దేశంతో ప్రభుత్వము తల్లికి వందనం పేరుతో డబ్బులను తల్లులు ఖాతాల్లో జమ చేస్తూ ప్రోత్సహిస్తున్నారని వివరించారు. అలాగే వచ్చే ఏడాది పది పరీక్షల్లో 590 మార్కులు సాధించిన విద్యార్థులను విమానం ఎక్కించి, ఇతర దేశం వెళ్లి తిరిగి వచ్చే అవకాశం కల్పిస్తానని టీడీపీ నాయకులు గజ్వెల్లి. భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో కస్తూర్బా స్కూల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గతేడాది పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు ఆయన నగదు బహుమతి అందజేశారు.. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థుల అభ్యున్నతికి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదని అన్నారు.... దీంతో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను క్షుణ్ణంగా అభ్యసించి మంచి నడవడిక తో క్రమశిక్షణతో కూడిన విద్యను పొందాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు అనంతరం సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన తల్లిదండ్రులకు పాఠశాల ప్రాంగణంలోని భోజన సదుపాయం ఏర్పాటు చేశారు దీంతో పాఠశాల ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి - లాల్ నీల్ ఐక్య పోరాట వేదిక





**చిలకలూరిపేట జూలై 24 (అఖండ భూమి న్యూస్):** నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అభిజిత్ దీప్కే , దేశ పర్యావరణ శాస్త్రవేత్త సోనం వాంగ్ చుక్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా, అలాగే చలో పార్లమెంటు కార్యక్రమం చేపట్టిన లక్షలాదిమంది విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు చేసిన పాసవిక లాఠీచార్జిని ఖండిస్తూ చిలకలూరిపేట పట్టణంలో విద్యాసంస్థల బందును నిర్వహించి అనంతరం చిలకలూరిపేట తాసిల్దార్ కు శుక్రవారం మెమోరాండం ఇవ్వటం జరిగినది. ఈ సందర్భంగా లాల్ నీల్ ఐక్య పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి బొంతా భగత్ సింగ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన నిరసన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని అన్నారు. విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు చేసిన లాఠీ ఛార్జ్ అప్రజాస్వామికమని తెలిపారు. నీట్ పేపర్ లీక్ అవటం వలన దాదాపు 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవటం జరిగింది అని తెలిపారు. వారికి కేంద్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కోరారు. నీట్ పేపర్ లీకేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పేరు బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఢిల్లీ నడిబొడ్డున విద్యార్థులు చేస్తున్న నిరసనను పట్టించుకోకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో లాల్ నీల్ ఐక్యవేదిక నాయకులు మెగావత్ సాయి నాయక్, నందిగం ప్రవీణ్, దిలీప్, తానికొండ ప్రభాకర్, బిరుదు అశోక్, గొట్టిపాడు దాస్, బొంతా ఆదిబాబు, వలపర్ల ప్రేమ సాగర్,మందా సురేష్, జే. అఖిల్, భకుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీటీఎం, తల్లికి వందనం సమర్థ అమలుతో లోకేశ కొత్త చరిత్ర సృష్టించారు : ప్రత్తిపాటి

తల్లికి వందనంతో తల్లుల చేతుల్లో బిడ్డల భవిష్యత్ అనే గొప్ప సంస్కృతికి లోకేశ్ శ్రీకారం చుట్టారు.

వైసీపీ ప్రభుత్వం, అమ్మఒడి అందజేతలో అర్హులకే పంగనామాలు పెట్టింది.

కూటమిప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి బిడ్డ చదువుకు అండగా నిలుస్తోంది

ఉన్నవ ప్రభుత్వ పాఠశాలలో ఆసిస్ట్ చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి

బోయపాలెం, పసుమర్రు జడ్పీ హెచ్ స్కూళ్లలో పీటీఎం కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి

పసుమర్రులో విద్యార్థులతో తల్లులకు గౌరవ నమస్కారాలు చేయించి, పాఠశాలలో రూ.24 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదుల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఉన్నవ, బోయపాలెం, పసుమర్రు పాఠశాలల్లో మెగా పీటీఎంలో పాల్గొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో మమేకమైన ప్రత్తిపాటి









**చిలకలూరిపేట జూలై 24 (అఖండ భూమి న్యూస్):** తల్లికి వందనం, పీటీఎం కార్యక్రమాల పారదర్శక అమలుతో విద్యారంగంలో లోకేశ్ సరికకొత్త చరిత్ర సృష్టించారని, మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కు గిన్నిస్ రికార్డ్స్ లో చోటు దక్కడం లోకేశ్ సమర్థతకు నిదర్శనమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు.శుక్రవారం ఆయన చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత యడ్లపాడు మండలం ఉన్నవ జడ్పీహెచ్ స్కూల్లో ఆసిస్ట్ సంస్థ చేపట్టిన అభివృద్ధి పనులకు గ్రామస్థులతో కలిసి శంకుస్థాపన చేసి, విద్యార్థులకు ఐటీసీ ఆధ్వర్యంలో టీ.షర్ట్స్ ను అందజేసిన ప్రత్తిపాటి, అనంతరం బోయపాలెంలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన మెగా పీటీఎంలో పాల్గొని, తల్లిదండ్రులు, విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. పసుమర్రు జడ్పీ హెచ్ పాఠశాలలో రూ. 24 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదుల్ని ప్రారంభించిన ప్రత్తిపాటి, తల్లికి వందనంలో భాగంగా విద్యార్థులతో తల్లులకు గౌరవ, నమస్కారాలు చేయించి, వారిని గౌరవించడంపై అవగాహన కల్పించారు. అనంతరం షైనింగ్ స్టార్స్ అభినందన సభలో పాల్గొని 11 మంది పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున నగదు ప్రోత్సాహకాల్ని అందించారు. అనంతరం చిన్నారులకు స్వయంగా భోజనం వడ్డించిన ప్రత్తిపాటి. భోజనం రుచి, నాణ్యత, భోజన నిర్వాహకుల పనితీరుపై విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

### వైసీపీ ప్రభుత్వం అమ్మఒడిలో అర్హులకే పంగనామాలు పెట్టింది.

వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఒక్కో ఇంట్లో ఒక్కవిద్యార్థికే ఆర్థిక సాయం అందించిందని, అదీ కూడా అర్హులందరికీ ఇవ్వకుండా ప్రజలకు పంగనామాలు పెట్టిందని ప్రత్తిపాటి తెలిపారు. కూటమిప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రతి ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే, అందరికీ తల్లికివందనం కింద ఏటా రూ. 13వేల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. మంత్రి లోకేశ్ తల్లికి వందనం అమలుతో విద్యార్థుల భవిష్యత్ ను తల్లుల చేతుల్లోనే పెట్టాడని ప్రత్తిపాటి ప్రశంసించారు. తల్లిదండ్రుల కలల సాకారంతో పాటు. విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశ పెట్టారన్నారు. రాష్ట్ర విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించాలన్న లక్ష్యంతోనే లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారని ప్రత్తిపాటి తెలిపారు. తల్లికి వందనం సాయం ఇంకా ఎవరికైనా రానిపక్షంలో వారు తమ వివరాల్ని, తమ పిల్లలు చదివే పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించి, ప్రభుత్వ లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ఉన్నవ ప్రభుత్వ పాఠశాలలో పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి ఆసిస్ట్ సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సాయానికి తోడు.... దాతలు, స్వచ్ఛంద సంస్థలు, పూర్వ విద్యార్థుల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలు మునుపెన్నడూ లేని విధంగా గొప్పగా అభివృద్ధి చెందాయని, ఈ సహాయ సహకారాలు భవిష్యత్ లోనూ కొనసాగాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

### విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.

తమ పిల్లలు ఏం చదువుతున్నారో, ఎలా చదువుతున్నారో, వారి ప్రవర్తన ఎలా ఉంటుందో, ఫలితాలు ఎలా వస్తున్నాయనే అంశాలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఉపాధ్యాయులు చూసుకుంటారనే భావన సరైంది కాదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. బిడ్డల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల్ని భాగస్వాముల్ని చేయాలన్న సదుద్దేశంతోనే ప్రభుత్వం మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కు శ్రీకారం చుట్టిందన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, అసిస్ట్ డైరెక్టర్ జస్టి రంగారావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, డిప్యూటీ కలెక్టర్ బి. లీలరాణి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మద్ది వెంకటేశ్వర్లు, కుర్ర రత్తయ్య, ఐటీసీ బాలాజీ, విశాల, కామినేని ఫణీంద్ర, టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాసరావు, జాలాది సుబ్బారావు, గద్దె చౌదరి, సుదర్శన్, చైతన్య, దశరథ రామయ్య, కుర్ర శివరామకృష్ణ, షేక్ రాజా మహమ్మద్, బొద్దుల నరసయ్య, షేక్ బుడే, బీజేపీ గుట్టా హేమ, బండిల శ్రీను, ఎంఈవో, వివిధ హోదాలలో ఉన్న అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రేపు ఏకలవ్య విలువిద్య పోటీలు ఫారెస్ట్ రేంజ్ ఇన్చార్జ్ అధికారి ఎస్.పిచ్చి రెడ్డి

**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల న్యూస్ (ప్రతినిధి లోవరమేష్ జులై 24 ):** మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో విలువిద్య పోటీలు జరుగునని దోర్నాల ఫారెస్ట్ రేంజ్ ఇన్చార్జ్ ఎస్ పిచ్చి రెడ్డి తెలియజేయడం జరిగింది దోర్నాల మండలం చింతల పంచాయితీ పెద్ద శ్యామ గ్రామంలో విలువిద్య పోటీలను ఈనెల 25వ తారీకు శనివారం ఉదయం పోటీలు నిర్వహించబడుతున్నాయని తెలియజేయడం జరిగింది చింతల సమీపంలో నిర్వహిస్తున్నటువంటి ఏకలవ్య విలువిద్య 10వ చాంపియన్ షిప్ విలువిద్ద పోటీలకు డాక్టర్స్ బృందం అందుబాటులో ఉండాలని తెలియజేయడం జరిగింది . ఈ పోటీలకు అన్ని గిరిజన గూడెంలో నుండి పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొనాలని ఏకలవ్య విలువిద్య పోటీలను విజయవంతం చేయాలని ఫారెస్ట్ రేంజ్ ఇంచార్జ్ ఎస్ పిచ్చిరెడ్డి తెలియజేయడం జరిగింది.

# జిల్లేడు పూడి పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ డే

ముఖ్య అతిథి సబ్బ కుమారస్వామి



**నాతవరం న్యూస్ ప్రతినిధి లోవరమేష్ జులై 24 ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే నాతవరం మండలంలో గల జిల్లెడు పూడి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పేరెంట్స్ డే కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ నాతవరం మండల అధ్యక్షులు సబి కుమార్ స్వామి విచ్చేసి ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొని వచ్చి సకాలంలో ప్రభుత్వ పథకాలను అందించి అందున ప్రతి ఒక్కరు చదువుకోడానికి సుముఖం చూపిస్తున్నారని ఆయన కొనియాడు పిల్లలకు చదువుపై మక్కువ చూపించే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మాచవరంలో విజయవంతంగా మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం. ఎంఈఓ శ్రీధర్







**మాచవరం న్యూస్ ప్రతినిధి లోవరమేష్ జులై 24 ):** మాచవరం మండలంలోని 38 ప్రభుత్వ పాఠశాలల్లో 3600 మంది విద్యార్థినీ విద్యార్థులు 7000 మంది తల్లిదండ్రులు హాజరై మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మొర్జంపాడు జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు అలాగే పిల్లోట్ల కేజీబీవీ పాఠశాలలో మాచవరం మండల పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ కొక్కెర అంజమ్మ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం ఏర్పడ్డాగా విద్యా వ్యవస్థను బలోపేతం చేసి రాష్ట్రంలో చదువుల పండుగ తీసుకువచ్చారన్నారు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపిస్తున్నారు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని ఉపాధ్యాయులు చక్కగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారని మండలంలో ఆశించిన ఫలితాలు వస్తున్నాయన్నారు. రైతు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు దున్న చెన్నయ్య మాట్లాడుతూ మాచవరం మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందజేస్తున్నారని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంగా నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు మ్యూజికల్ సేల్స్ తాడు లాగటం లాంటి పలు క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ మెగా పిటీఎంలో పాల్గొన్న తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు అధికారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అన్ని పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు కూడా మరియు ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు కలసి మధ్యాహ్న భోజన పథకములో పాల్గొని భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పెద్దాపురం నవోదయలో హ్యాండ్‌బాల్ రీజినల్ స్థాయి పోటీల ముగింపు

మూడు రోజుల పాటు ఉత్సాహంగా నిర్వహణ..

జాతీయ స్థాయికి విజేత జట్లు





**పెద్దాపురం, న్యూస్ ప్రతినిధి లోవరమేష్ జులై 24 ):** పెద్దాపురం పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయలో మూడు రోజుల పాటు నిర్వహించిన హ్యాండ్‌బాల్ రీజినల్ స్థాయి పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి.ఫైనల్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయని విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్.శరత్‌చంద్ర కీర్తి తెలిపారు.గత రెండు రోజులుగా 60 లీగ్ మ్యాచ్‌లను నిర్వహించగా, కోలార్, రాయచూర్, కరీంనగర్, పోలవరం, పుదుచ్చేరి, చిక్కమంగళూరు, అలప్పి క్లస్టర్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి.జరిగిన ఫైనల్ పోటీల్లో బాలుర విభాగంలో అండర్-14, అండర్-17 కేటగిరీల్లో కోలార్ క్లస్టర్ విజేతగా నిలవగా,అండర్-19 విభాగంలో కరీంనగర్ క్లస్టర్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది.అండర్-14, అండర్-17 విభాగాల్లో పోలవరం క్లస్టర్, అండర్-19 విభాగంలో రాయచూర్ క్లస్టర్ రన్నర్స్‌గా నిలిచాయి.బాలికల విభాగంలో అండర్-14, అండర్-17 కేటగిరీల్లో కోలార్ క్లస్టర్ విజేతగా నిలవగా, అండర్-19 విభాగంలో పుదుచ్చేరి క్లస్టర్ విజయం సాధించింది. బాలికల అండర్-17, అండర్-19 విభాగాల్లో చిక్కమంగళూరు క్లస్టర్, అండర్-14 విభాగంలో అలప్పి క్లస్టర్ రన్నర్స్‌గా నిలిచాయని పీఈటీ సీహెచ్ జనార్దన్ నాయుడు తెలిపారు.విజేత జట్లు ఆగస్టు 28న పంజాబ్‌లోని జలంధర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో హైదరాబాద్ రీజియన్ తరపున పాల్గొననున్నాయి.ముగింపు కార్యక్రమానికి ప్రముఖ లలిత రైస్ ఇండస్ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ గెస్ట్ ఆఫ్ హానర్‌గా పాల్గొన్నారు.విజేత క్రీడాకారులకు బహుమతులు అందజేసి,అతిథులను ఘనంగా సత్కరించారు.పోటీల నిర్వహణ విజయవంతం కావడంలో పీజీటీ ఇంగ్లీష్ సనపల సత్యనారాయణ, పీజీటీ మ్యాథ్స్ చక్రవర్తి, పీఈటీ అనూరాధ, పీజీటీ హిందీ రామారావు, ప్రేమలత, రాజ్యలక్ష్మి, ఎం లక్ష్మణరావు,కె విజయకుమార్, కె రామచంద్రుడు, బి శార్వాణి, మారుతి తదితరులు కీలక పాత్ర పోషించారు.

# ఏలేశ్వరం పట్టణ పాఠశాలలు,కళాశాలల్లో ఘనంగా మెగా పీటీఎం 4.0

ముఖ్య అతిథులుగా బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి





**ఏలేశ్వరం, న్యూస్ ప్రతినిధి లోవరమేష్ జులై 24 ):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలు,కళాశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పీటీఎం 4.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పట్టణ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ,ఆరోగ్యం తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు.అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ఆటల పోటీల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు,విద్యా ప్రమాణాల పెంపుపై ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల మధ్య చర్చలు జరుగుతున్నాయని,విద్యార్థులను ఉన్నత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుతోందని తెలిపారు.విద్యార్థులు పోటీ తత్వంతో చదువుతూ ఉత్తమ ప్రతిభను కనబరచాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, నైతిక విలువలు, క్రమశిక్షణ, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై వివిధ శాఖల అధికారులు అవగాహన కల్పించారు.తల్లిదండ్రులు తమ పిల్లల విద్యాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,ఎంఈఓ--2 వరలక్ష్మి,వైద్యాధికారి డాక్టర్ సౌభాగ్య,నాయకులు మామిడి లలిత,కోణాల వెంకట రమణ,రుచి రమేష్,సామంతుల గోపి,పెంద్ర శ్రీను,రాయుడు చిన్న,శంఖాని బాబ్జి, కళాశాల అధ్యాపకులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థిని ఉన్నత చదువుల దిశగా నడిపించే బాధ్యత ప్రభుత్వానిది - జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా, జగ్గంపేట జూలై 24 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట హైస్కూల్ లోను రామవరం స్కూల్ వద్ద జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి విద్యార్థిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో చదువుకోవాలని అన్నారు.

మీటింగ్ లో కీలక అంశాలు:

- విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి విద్యా ప్రమాణాల మెరుగుదలపై విస్తృత చర్చ
- పిల్లల చదువు, ప్రవర్తన, ఆటలు-సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచన
- ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య ం మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వ దృష్టి

ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో విద్యార్థుల నైపుణ్యం, సృజనాత్మకత పెంచేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది.

ప్రభుత్వం అందిస్తున్న పథకాలు:

1. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం
2. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్ల పంపిణీ
3. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ?15,000 జమ
4. షైనింగ్ అవార్డులు - పరీక్షల్లో టాప్ చేసిన విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు 20వేల రూపాయలు నగదు బహుమతి
5. ప్రతీ విద్యార్థిపై ఏటా ?83,000 ప్రభుత్వ ఖర్చు చేస్తుంది.

ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థలో సమూల మార్పులు వచ్చాయని, అందులో భాగంగానే మెగా పీటీఎం 2.0 ని పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని నవీన్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల నుంచి జూనియర్ కళాశాల వరకు ప్రతి చోటా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం కోసమే ఈ మీటింగ్ లని అన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, సీఏ తిరుపతిరావు, ప్రిన్సిపల్ రంగారావు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మురారిలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం( మెగా పేరెంట్స్ డే) హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ







**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 24 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం మురారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ ఇంచార్జి, గ్రామ నాయకులు జాస్తి వసంత్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.లక్ష్మీ, విద్యా కమిటీ చైర్మన్ సుంకవిల్లి శ్రీనివాస్అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఎమ్మెల్యే నెహ్రూ విద్యార్థిని విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం చేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్స్ డే 4.0 కార్యక్రమాన్ని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చాలా వైభవంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ నారా లోకేష్ విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి , సృజనాత్మకత పెంచడానికి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు డొక్కా సీతమ్మ గారి పేరు మీద మధ్యాహ్నం భోజనం పథకం ఏర్పాటు చేసిందని, సర్వేపల్లి రాధాకృష్ణ గారి పేరు మీద విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిందని, చదువుకున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయలు జమ చేశారని, పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు కనబరిచిన వారిని గుర్తించి షైనింగ్ స్టార్ అవార్డులు పేరిట సత్కరించారని తెలిపారు..ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చిందని.. అందులో భాగంగా నిర్వహించిన మెగా పీటీఎం 4.0 కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనడం సంతోషకరమన్నారు..విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పడానికి మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, రాష్ట్ర డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, మురారి సొసైటీ చైర్మన్ చావ తమన్న చౌదరి, ఎండిఓ హరికృష్ణ సత్యరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లోనే సుఖప్రసవం

108 సిబ్బంది సమయస్ఫూర్తి

తెల్లవారుజామున 3:58 గంటలకు 108లో పండంటి మగబిడ్డ జననం

మార్గమధ్యంలోనే ప్రసవం ..

తల్లి, శిశువును కాపాడిన 108 సిబ్బంది

అత్యవసర వేళ అండగా నిలిచిన 108 సేవలు ..



**పుల్లల చెరువు జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పురిటి నొప్పులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గర్భిణికి 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి అంబులెన్స్‌లోనే సురక్షితంగా సుఖప్రసవం నిర్వహించి తల్లి, శిశువు ప్రాణాలను కాపాడారు. ఈ ఘటన శుక్రవారం తెల్లవారుజామున పుల్లలచెరువు మండల పరిధిలో చోటుచేసుకుంది.పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం గుట్లపల్లి గ్రామానికి చెందిన డి. మేరీ భర్త యాకోబు కి శుక్రవారం తెల్లవారుజామున 3:35 గంటల సమయంలో తీవ్ర పురిటినొప్పులు ప్రారంభమయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అత్యవసర అంబులెన్స్ సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పుల్లలచెరువు 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గర్భిణిని చికిత్స కోసం యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం ప్రారంభించారు.అయితే మార్గమధ్యంలోనే పురిటినొప్పులు మరింత తీవ్రమవడంతో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో ఏమాత్రం ఆందోళన చెందకుండా 108 ఈఎంటీ ఎనిబేర మార్క్ సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించారు.మరోవైపు పైలట్ ఎం. సుధాకర్ బాబు అంబులెన్స్‌ను అత్యంత జాగ్రత్తగా నడుపుతూ అవసరమైన సహకారం అందించారు.తెల్లవారుజామున 3:58 గంటలకు మేరీ పండంటి మగ శిశువుకు జన్మనిచ్చింది.ప్రసవం అనంతరం తల్లి, నవజాత శిశువు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో వారిని వెంటనే యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు.అత్యంత క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచి తల్లి, బిడ్డను క్షేమంగా కాపాడిన 108 ఈఎంటీ ఎనిబేర మార్క్, పైలట్ ఎం. సుధాకర్ బాబులకు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు.అంబులెన్స్‌లో విజయవంతంగా సుఖప్రసవం నిర్వహించిన 108 సిబ్బందిని మార్కాపురం జిల్లా మేనేజర్ యు. వెంకటేష్, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఎం. రాజేంద్ర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సేవలు ప్రాణాధారంగా నిలుస్తున్నాయని, సిబ్బంది ఇలాంటి సేవాస్ఫూర్తితో పనిచేయడం అభినందనీయమని వారు అన్నారు.

# చిలకలూరిపేటలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

విద్యాసంస్థలను మూయించివేసిన విద్యార్థి సంఘాల నాయకులు

విద్యార్థుల దాడిపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి.

ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కే మల్లికార్జున్



**చిలకలూరిపేట జూలై 24 (అఖండ భూమి న్యూస్):** నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన తీవ్ర లోపాలు, అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, న్యాయమైన విద్యా వ్యవస్థ కోసం శుక్రవారం విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ శుక్రవారం సంపూర్ణంగా, ప్రశాంతంగా కొనసాగింది. ప్రైవేటు విద్యాసంస్థలు ముందుగానే సెలవు ప్రకటించగా, ప్రభుత్వ పాఠశాలను విద్యార్థి సంఘాల నాయకులు ముయించి వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుస పేపర్ లీకేజీలతో అపకీర్తి మూటగట్టుకున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని పూర్తిగా రద్దు చేయాలని, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువజన నాయకులపై జరిగిన పోలీసుల లాఠీఛార్జ్, అక్రమ అరెస్టులపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని కోరారు. విద్యా వ్యవస్థను కేంద్రీకరించే నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రవేశ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజ్ ఘటన లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. సంవత్సరాల పాటు కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్య అని, పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరగాల్సిన జాతీయ స్థాయి పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడం వల్ల విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో విశ్వాసం దెబ్బతిందన్నారు. విద్యా వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిని ఏరిపారేయాలని, విద్యార్థుల కష్టాన్ని బ్రోకర్లకు విక్రయించే వ్యవస్థను బూడిద చేయాలని కోరారు. ఇలాంటి తీవ్రమైన వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ సంబంధిత కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కే మల్లికార్జున్,బొంత పృధ్వి,నాయకులు దుర్గ,వెంకటేష్,అనిల్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఓటర్ల ప్రక్రియ ముగింపు సందర్భంగా బి.ఎల్ .వో. ల సమావేశం



**చిలకలూరిపేట జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని 10వ వార్డు పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నేటితో ముగియనున్న నేపథ్యంలో స్థానిక సచివాలయంలో బీఎల్ఓ లు, బీఎల్ఏ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.?ఈ సమావేశంలో ఇప్పటివరకు పూర్తి చేసిన ఓటర్ దరఖాస్తు ఫారాలతో పాటు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలను నమోదు చేసుకున్నారు, ఈ సమావేశంలో 162, 165, 166, 167, 168, 182 పోలింగ్ కేంద్రాలకు చెందిన బీఎల్ఓలు ,?సౌమ్య,?గౌస్య,?నాగుల్ మీరా,?కోటేశ్వరి,?ఆంజనేయులు, కోటేశ్వరరావులు, పాల్గొన్నారు, ఈ సందర్భంగా బి .ఎల్ . ఏ.లు మాట్లాడుతూ, మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ, అర్హులైన ప్రతి ఓటరు నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించి సంబంధిత బి.ఎల్.వో. లకు అందజేసినట్లు వెల్లడించారు.?ఈ కార్యక్రమంలో టీడీపీ బీఎల్ఏలు, షేక్ దరియావలి, షేక్ కరిముల్లా, ఆరిఫ్, పఠాన్ సుభాని, అబ్దుల్ రెహమాన్, సాదిక్ తో పాటుగా యూనిట్ ఇన్‌చార్జి అబ్దుల్ మజీద్,?కో-యూనిట్ ఇన్‌చార్జి: షేక్ మజారుద్దీన్ తదితరులు.

# మోడల్ ప్రైమరీ స్కూల్లో పేరెంట్స్ డే ఘనంగా ప్రధానోపాధ్యాయులు. కె. మృదుభాషిని



**నాతవరం... జూలై 24 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో గల మోడల్ ప్రైమరీ స్కూల్లో హెచ్ఎం మృదుభాషిని ఏర్పాటుచేసిన సమావేశానికి పేరెంట్స్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొని పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం పెను మార్పులు తీసుకుని వచ్చి విద్యార్థి విద్యార్థులకు సరియైన సమయానికి పథకాలు సక్రమంగా అందించడం వల్ల పిల్లలు చదువుకోవడానికి సుముఖంగా ఉన్నారని వారికి తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ పారుపల్లి కొండబాబు జివిరెడ్డి రాజబాబు ఇటమ్ శెట్టి సీతారామమూర్తి శెట్టి లక్ష్మణమూర్తి పోలిరెడ్డి చినరాజు ఎట్టం శెట్టి సీతారామమూర్తి ఉపాధ్యాయులు పైల బాబు మాస్టారు జగన్నాథం మాస్టారు మహిళా ఉపాధ్యాయులు నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గోదావరి జిల్లాలను అన్నపూర్ణలా మార్చిన అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ 127 వ వర్ధంతి



**యానం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** సర్ ఆర్థర్ కాటన్ 127 వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా,ఎస్పీ-వరదరాజ న్,సి.ఐ సురేష్ బాబు,ఎస్సైలు కౌమారన్,కవల రమణమూర్తి, ఉపాధ్యాయులు హంసాని రామలక్ష్మణుడు,కొల్లు ప్రసాద్,మట్టపర్తి శ్రీను తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా రామ లక్ష్మణుడు మాట్లాడుతూ కాటన్ దొరని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకొనే జనరల్ సర్ ఆర్థర్ కాటన్ బ్రిటీషు సైనికాధికారి నీటిపారుదల ఇంజనీరని,కాటన్ తనజీవితాన్ని బ్రిటిషు భారత సామ్రాజ్యములో నీటిపారుదల-నావికాయోగ్యమైన కాలువలను కట్టించడానికి తన జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తియని, ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించి ఎన్నోలక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందేలాచేసి చిరస్మరణీయుడైన వ్యక్తియని,సర్ ఆర్థర్ కాటన్ 15 సంవత్సరాల వయసులో 1818లో మిలటరీలో క్యాడెట్ గా చేరి అడ్డిస్-కాంబ్ వద్ద ఈస్టిండియా కంపెనీలో అర్టిలరీ ఇంజనీరింగు సర్వీసులలో శిక్షణ పొంది 1819లో రాయల్ ఇంజనీర్స్ దళంలో సెకండ్ లెఫ్టినెంట్ గా నియమితు దయ్యారని,కాటన్ 18 ఏళ్ల వయసులో భారతదేశానికి వచ్చి మొదటిసారిగా మద్రాసులో ఉద్యోగార్థం చేరి అప్పటి బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ కాటన్ ను దక్షిణ ప్రాంతానికి చెరువుల శాఖకు ఇంజనీర్ గా నియమించిందని, భారతదేశంలో జలవనరులను సమర్థవంతంగా వినియోగించడానికి పలు ప్రాజెక్టులకు రూపకల్పన చేసి నిర్మించిన వ్యక్తి కాటన్ అని,కాటన్ చాలా ముందుచూపుతో గోదావరివాసులకు బంగారు పంటలను యిచ్చిన వ్యక్తిగా చరిత్రకెక్కిన మహోన్నతుడు కాటన్ అని 1899 జులై 24 న 96 సంవత్సరాల వయసులో కాటన్ చనిపోయారని ప్రతీసంవత్సరం జూలై 24న సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతిని ఆంధ్రప్రదేశ్‌లో రైతులు,ప్రజలు ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తారని ఈ సందర్భంగా రామలక్ష్మణుడు తెలిపారు.

## పోగొట్టుకున్న 17 సెల్‌ఫోన్లు బాధితులకు అందజేసిన అర్బన్ సీఐ రమేష్



**చిలకలూరిపేట జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 17 సెల్‌ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేసి, శుక్రవారం బాధితులకు అందజేశారు. అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. రమేష్ బాధితులకు స్వయంగా సెల్‌ఫోన్లను అప్పగించారు.ఈ సందర్భంగా సీఐ పి. రమేష్ మాట్లాడుతూ, సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వెంటనే బాధితులు సి.ఈ.ఐ.అర్. పోర్టల్ ద్వారా లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మిస్సింగ్ మొబైల్ ఫోన్‌లను గుర్తించి రికవరీ చేస్తున్నట్లు తెలిపారు.

**బాధితుల ఆనందం...**

తమ విలువైన సెల్‌ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ, సకాలంలో స్పందించి ఫోన్‌లను రికవరీ చేసిన అర్బన్ సీఐ పి. రమేష్‌తో పాటు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జొన్నాడ సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి జన్మదిన వేడుకలు



**ఆలమూరు,జూలై 24(అఖండ భూమి న్యూస్):** మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన జొన్నాడ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి జన్మదిన వేడుకలు రామారెడ్డి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించే ఉచిత మధ్యాహ్న భోజనంలో పెరుగు,స్వీట్స్ ఏర్పాటుచేసి విద్యార్థులకు అందజేశారు. ఈ మేరకు పలువురు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను),సత్తి శ్రీనివాసరెడ్డి, ద్వారంపూడి సతీష్ రెడ్డి, పడాల శివారెడ్డి, మేడపాటి నాగేంద్ర రెడ్డి,నాంద్ర ఆదిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సీపీ జిల్లా కార్యదర్శి తల్లి వరలక్ష్మి అనారోగ్యంతో మృతి



**మాచవరం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాచవరం మండలం మొర్జంపాడు గ్రామానికి చెందిన జిలుగు వెంకట నరసింహారెడ్డి తల్లి జిలుగు వరలక్ష్మి (74) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మొర్జంపాడు గ్రామానికి చెందిన జులుగు వరలక్ష్మి గత కొన్ని రోజుల్లోగా అనారోగ్యంతో పిడుగురాళ్ల పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆరోగ్యం మరింత విశ్వం గా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఆమె కుమారుడు జిలుగు వెంకట నరసింహారెడ్డి తెలిపారు. సమాచారం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పరామర్శించారు.

## మన్యంలో వరినాట్లు-రైతులు కళ్ళల్లో ఆనందం

పంట పొలాలు దమ్ము, నాట్లులో నిమగ్నమైన రైతన్నలు



**చింతపల్లి అల్లూరు జిల్లా జూలై 24 (అఖండ భూమి న్యూస్):** ప్రకృతి రమణీయమైన అల్లూరి మన్యంలో చిన్నపాటి వర్షాలు పడడంతో రైతన్నల కళ్ళల్లో ఆనందం పులకరించింది. ఆకాశం కరుణించడంతో పొలాల్లోకి దిగి వరి నాట్లు ముమ్మరంగా నడుపుతున్నారు. బురదలోనే బంగారం అడవి బిడ్డలు పొలాలలో కనిపిస్తున్నట్లుగా ఆడ, మగ తేడా లేకుండా కుటుంబ సభ్యులంతా కలిసి దమ్ము చేసిన పొలాల్లో నారు నాటే పనిలో నిమగ్నమయ్యారు. మోకాళ్ల లోతు నీరు, బురదలో నిలబడి ఒక్కో నారును ప్రేమగా నాటుతున్నారు. కొండల మధ్య, పచ్చని చెట్ల నడుమ సాగుతున్న ఈ దృశ్యం మన్యం రైతుల కష్టాన్ని కళ్ళకు కడుతోంది.

**వర్షమే రైతుకు వరం**

ఈ ఏడాది అక్కడక్కడా పడిన వర్షాలతో రైతుల్లో కొత్త ఆశ చిగురించింది. వర్షం బాగా పడితే పంట చేతికొస్తుంది. అప్పులు తీర్చుకుని పిల్లలను చదివించుకోవచ్చు అనేదే ప్రతి రైతన్న మాట.

**సమైక్యతే బలం**

యంత్రాలు తక్కువ, మనుషుల కష్టం ఎక్కువ. ఒకరికొకరు సాయం చేసుకుంటూ, పాటలు పాడుకుంటూ నాట్లు వేయడం మన్యం సంప్రదాయం. ఈ సమైక్యతే వారి బలం. విత్తనాల ఖర్చు, ఎరువుల ధరలు పెరిగినా, అటవీ జంతువుల బెడద ఉన్నా రైతన్నలు వెనుకడుగు వేయడం లేదు. మేం కష్టపడితేనే దేశానికి అన్నం దొరుకుతుంది అనే నమ్మకంతో ముందుకు సాగుతున్నారు. మన్యంలో ప్రతి నారు నాటు వెనుక ఒక కుటుంబ కల, కోట్లాది మంది ఆకలి దాగి ఉంది. గ్రామంలో ఒక రైతు కదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుకి ప్రభుత్వాలు చేతుడుగా ఉండి రైతు పండించే ప్రతి పంటకు టిట్టుబాటు ధర ఇస్తూ రైతు కళ్ళల్లో ఆనందం చూడాలని ప్రభుత్వాలకి రైతు శ్రీనివాసు విజ్ఞప్తి చేశారు.

## పోలంపల్లి జడ్పీహెచ్‌ఎస్ లో ఘనంగా 'మెగా పేరెంట్స్ మీటింగ్'

బడి బాగుంటేనే ఊరు బాగుంటుంది --

గ్రామ పెద్దలు,ఉపాధ్యాయుల..

పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు,

ఉపాధ్యాయుల సమ్మేళనం..



**వత్సవాయి ప్రతినిధి జూలై 24 (అఖండ భూమి న్యూస్):** మన ఊరి బడి..మన పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అని, పాఠశాల పురోగతితోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామ ప్రముఖులు స్పష్టం చేశారు.శుక్రవారం పోలంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( జడ్.పి.హెచ్.ఎస్) ఆవరణలో 'మెగా పేరెంట్స్ మీటింగ్' అత్యంత ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించబడింది.?ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,గ్రామానికి చెందిన పెద్దలు,ప్రజాప్రతినిధులు,ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.?ఉత్సాహాన్ని నింపిన ప్రముఖుల ప్రసంగాలు కార్యక్రమంలో భాగంగా హాజరైన గ్రామ పెద్దలు, ప్రముఖులు నేటి సమాజంలో విద్య ప్రాముఖ్యత, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి మరియు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో బడి పాత్రపై అద్భుతంగా ప్రసంగించారు.వారి అమూల్యమైన సందేశాలు,అనుభవపూర్వక మాటలు అటు ఉపాధ్యాయులలోనూ, ఇటు విద్యార్థులలోనూ నూతన ఉత్సాహాన్ని, ఉన్నత శిఖరాలను సాధించాలనే దృఢ సంకల్పాన్ని నింపాయి.?విద్యా ప్రగతిపై సమగ్ర సమీక్ష తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు ఊరి పెద్దల మధ్య జరిగిన ఈ సమీక్షా సమావేశంలో విద్యార్థుల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ, మరియు పాఠశాలలో వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశం పాఠశాల ప్రగతికి, విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు సరికొత్త దిశానిర్దేశం చేసింది. "పిల్లల చదువులో తల్లిదండ్రుల పాత్ర ప్రత్యక్షంగా ఉన్నప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయి.బడి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. కార్యక్రమంలో మాట్లాడిన గ్రామ ప్రముఖులు



**కృతజ్ఞతలు -- అభినందనలు**

పాఠశాల పురోగతి కోసం అహరహం శ్రమిస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పిల్లల భవిష్యత్తును కాంక్షించి విలువైన సమయాన్ని కేటాయించి విచ్చేసిన తల్లిదండ్రులకు, మరియు పాఠశాలకు నిరంతరం తోడ్పాటునందిస్తున్న గ్రామ పెద్దలందరికీ పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.?కార్యక్రమం చివరలో విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ, పాఠశాల అభివృద్ధికి అందరూ కలసికట్టుగా కృషి చేయాలని తీర్మానించారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు టీచర్స్, పేరెంట్స్ మధ్య సమన్వయం కీలకం-వెన్నా శివ

--కత్తిపూడి హైస్కూల్‌లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్..

--డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ





**శంఖవరం, జూలై 24 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు ఆర్ లింగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ విభాగాల్లో ఆటపాటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించి ముఖ్య అతిథులను,తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి,నైపుణ్యాలు,ప్రతిభ అంశాలపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మధ్య చర్చకు అవకాశం కలుగుతుందన్నారు.విద్యార్థులను ఉన్నత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడి,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత శాతం పెరుగుతోందన్నారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు.విద్యార్థులు పోటీ తత్వంతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు.అనంతరం మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.మంచి అలవాట్లతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ బ్యాంక్ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్,కత్తిపూడి టీడీపీ గ్రామ అధ్యక్షుడు కేలంగి జన, నాయకులు కంచిబోయిన శ్రీను,నాయకులు కొయ్యా రమణ, రౌతు శివ,గాబు శివ,నక్కా శ్రీను,కర్రి బుజ్జి,దేశీలంక వెంకటరమణ,గౌతు కన్నారావు,పోసిన శ్రీను,ఉపాధ్యాయులు, కూటమి నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీటి కొరతను అధిగమించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి: ప్రత్తిపాటి

సజావుగా, సక్రమంగా, సకాలంలో తాగునీటి సరఫరా కొనసాగాలి

చెరువుల్లో నీటి నిల్వలపై అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి

సీఎం.ఆర్.ఎఫ్, ఎల్.ఓ.సీల పంపిణీతో ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని కాపాడుతోంది

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) లో ఎమ్మెల్యే ప్రత్తి పాటి







**చిలకలూరిపేట జూలై 24 (అఖండ భూమి న్యూస్):** ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే నీటికొరతను అధిగమించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎక్కడా ఎలాంటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని ప్రధాన చెరువుల్లో నీటి నిల్వలు తగ్గకుండా చూసుకోవాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి.. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కార నిమిత్తం సంబంధిత విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు. పట్టణ శివారు ప్రాంతాలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, అన్ని ప్రాంతాలకు సక్రమంగా, సకాలంలో నీరందించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రభుత్వం సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా ఇప్పటికే ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. ఆ క్రమంలోనే పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసిందన్నారు. తాగునీటి సరఫరా విభాగం, జలవనరుల శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

**సీఎం.ఆర్.ఎఫ్, ఎల్.ఓ.సీల పంపిణీతో ప్రజారోగ్య రక్షణలో ప్రభుత్వం.**

సీఎం.ఆర్.ఎఫ్ సాయానికి సంబంధించిన అర్జీలను పరిశీలించిన ప్రత్తిపాటి. అనారోగ్య సమస్యలతో బాధపడేవారిని ఆదుకోవడంలో కూటమిప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తోందన్నారు. గత ప్రభుత్వం సీఎం.ఆర్.ఎఫ్ సాయం పంపిణీనే నిలిపివేసి, పేద.. మధ్య తరగతి వర్గాల ప్రాణాలతో చెలగాటమాడిందన్నారు. కూటమి ప్రభుత్వం సీఎం.ఆర్.ఎఫ్, ఎల్.ఓ.సీల పంపిణీలో తర, తమ బేధాలు లేకుండా ప్రజారోగ్య రక్షణకే అధిక ప్రాదాన్యత ఇస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా ప్యారెంట్స్ మీటింగ్ 4.0. నిర్వహించబడింది

మండల విద్యాశాఖ అధికారి పి. లాజరు, టి. నవీన్





**చెరుకుపల్లి జూలై 24 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోనికావూరు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "మెగా ప్యారెంట్స్ మీటింగ్ 4.0" శిశు శిక్షణా సమావేశం ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని హెచ్ఎం వనజాక్షి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య వక్తులుగా మండల విద్యాశాఖ అధికారి పి. లాజరు మరియు టి. నవీన్ పాల్గొన్నారు.

**ప్రధానాంశాలు:** సమావేశానికి ాావీజ చైర్మన్ శ్రీమతి బి. పుష్పలత, వైస్ చైర్మన్ బి. హరికృష్ణ మరియు ఇతర ాావీజ సభ్యులు హాజరయ్యారు. వారు ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంబంధించిన ప్రగతి విషయాలు పరిగణించారు. మండల అధికారులు పాఠశాలలో ఏర్పాటు చేసిన ాాజూూాా ాూాాా, ఙ×ఖూనాూ ాూాాా వంటివి ఎలా ఉపయోగించాలో తల్లిదండ్రులకు వివరించారు; ఈ డిజిటల్ సాధనాలు విద్యార్జనను మెరుగుపరచడంలో కీలకమని అన్నారు. విద్యార్థులతో కలిసి రాష్ట్రాధికారులు ఫోటోలు దిగారు, దీనితో పిల్లలలో ఉత్సాహం నింపబడింది. ఉపాధ్యాయులు పాఠశాల సమగ్ర నివేదికను సమర్పించారు మరియు విద్యార్థుల చతురస్ర పురోగతిపై వివరాలు అందజేశారు. మండల విద్యాశాఖ అధికారి తల్లిదండ్రులకు ాా=ఖఖవీ ఖ×ు మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాల గురించి వివరించారు; పాఠశాల బలోపేతంలో తల్లిదండ్రుల పాత్ర అత్యవసరం అని ప్రధానంగా వెల్లడించారు. పూర్వ విద్యార్థులు తమ సక్సెస్ స్టోరీలను పంచుకుని, కావూరు ప్రభుత్వ పాఠశాల వారు ఉన్నత శిఖరాలను ఆరాధించాడు అని వివరించారు. కార్యక్రమంలో డొక్కా సీతమ్మ ద్వారా మధ్యాహ్న భోజనం నిర్వాహించగా, తల్లిదండ్రుల ఆటలు మరియు పోటీలు కూడా నిర్వహించి బహుమతులు పంపిణీ చేయబడినవి.

**పాల్గొన్న ముఖ్య అతిథులు:**

పి. లాజరు, మండల విద్యాశాఖ అధికారి
టి. నవీన్, మండల విద్యాశాఖ అధికారి
శ్రీమతి బి. పుష్పలత, ాావీజ చైర్మన్
బి. హరికృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది
భారత్ పెట్రోల్ బంకు యజమాని సాంబశివరావు
పూర్వ విద్యార్థులు: సుఖవాసి, వాసుదేవరావు (మాస్టర్)
రామ్మోహన్ రావు, డిప్యూటీ ఫ్రీణూ సిహెచ్ శ్రీనివాస్
కోపరేటివ్ సభ్యులు: మండవ తాతాజీ, కాటూరు శ్రీనివాసరావు
శ్రీ చెల్లు రవి కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసరావు

**కావూరు ాాఞ వైద్యులు మరియు వైద్య సిబ్బంది**

అఖండ భూమి దినపత్రిక విలేకరి సిహెచ్ రాంబాబు మరియు ఇతర గ్రామ పెద్దలూ, ప్రముఖులు

హెచ్ఎం వనజాక్షి పేర్కొన్నారు: "ఈ సమావేశం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు అధికారుల మధ్య సంక్షిప్త సమాచార పరస్పరం ఏర్పడింది. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల ఖచ్ఞవజవ పాత్ర అవసరం. డిజిటల్ పాఠ్యసామగ్రి (ాాజూూాా, ఙ×ఖూనాూ) ఉపయోగంతో విద్యార్థత మరింత మెరుగవుతుంది." తల్లిదండ్రుల కోసం డిజిటల్ యాప్‌లపై వర్క్‌షాప్‌లు నిర్వహించటానికి పాఠశాల దృష్టి పెట్టనుంది. పాఠశాలతో పూర్వ విద్యార్థుల నెట్వర్క్ ద్వారా మెరుపైన మెంటారింగ్ పథకాలు అమలు చేయబడతాయి.

అఖండ భూమి

శనివారం 16-04-2025

## ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య

చికిత్స పొందుతూ మృతి. ఎస్సై పవన్ కుమార్



**మాచవరం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య చేసుకొని చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మాచవరం మండలం పిల్లుట్ల గ్రామంలో చోటుచేసుకుంది. మాచవరం ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మాచవరం మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన బ్రహ్మసాని భాస్కరరావు గత 15 సంవత్సరాలుగా సోరియాసిస్ చర్మవ్యాధితో బాధపడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ బాధను భరించలేక ఈనెల 23వ తేదీన మధ్యాహ్నం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు వెంటనే కుటుంబ సభ్యులు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు అయితే శుక్రవారం చికిత్స పొందుతూ భాస్కరరావు మృతి చెందాడని ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. మృతుని భార్య గోవిందమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ



**-యర్రగొండపాలెం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సీపీఐ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఢిల్లీ నగరంలో జంతర్ మంతర్ దగ్గర చలో పార్లమెంటరీ యువకులు వేలాది మంది పాల్గొంటే వారి మీద కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా దాడి చేసింది. లాఠీలు, యూనిఫాం లేనివారు అనేకమంది యువతుల మీద విచక్షణా రహితంగా దాడి చేశారు. చర్చలతో సమస్యలు పరిష్కరించ కుండా ప్రజల మీద దాడి చేయటం ప్రభుత్వం యొక్క పైశాచికత్వానికి నిదర్శనం అన్నారు. నీట్ ప్రశ్నా పత్రం లీకైన కారణంగా దేశంలో 29 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దాని కారణంగా ఆందోళన చెందిన 9 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లాఠీ చార్జీలో ఎవరికైతే గాయాలు అయినాయో వారందరికీ మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వారిమీద పెట్టిన కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, ప్రధాన మంత్రి భారతదేశ ప్రజానికానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సీపీఐ ఆగస్టు 6 నుంచి 15 వరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా సీపీఐ ప్రచార పాదయాత్ర నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సీపీఐ నాయకులు వై వెంకట శివయ్య, నక్కా తిరుపతయ్య, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ డే ఘనంగా నిర్వహింపు





**యర్రగొండపాలెం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని జెడ్పిహెచ్ స్కూల్ మరియు కస్తూరి బాయి బాలికల పాఠశాలలో ఈరోజు మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ డేను ఘనంగా నిర్వహించారు.ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలు, పాఠశాల అభివృద్ధి అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పరం చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుల్లలచెరువు మండల పార్టీ కన్వీనర్ పోట్ల గోవిందు హాజరయ్యారు. అలాగే సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య శనగ నారాయణరెడ్డి రెంటపల్లి సుబ్బారెడ్డి గారు, పయ్యావుల ప్రసాద్ , గజ్వేలి భాస్కర్ , మేడికొండ లక్ష్మణ్ , ఉప్పల హనుమంతు రావు,మేడికొండరామారావు, ,ఈదియమ్మ నాయుడు ఎల్లయ్య , సేవ్య నాయక్, గోపాల్ నాయక్ కేశనపల్లి బొక్కయ్య , అంకరావు , భాషా , తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న విద్యా కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ, పాఠశాల--తల్లిదండ్రుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ సమావేశం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

## చొప్పెల్ల గ్రామానికి చెందిన మురకొండ కనకమహాలక్ష్మి దంపతుల ముగ్గురు కుమార్తెలకు రూ. 39 వేలు తల్లికి వందనం



**ఆలమూరు, జూలై 24(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన మురకొండ కనకమహాలక్ష్మి,మురకొండ సూర్య చంద్రరావు దంపతుల ముగ్గురు కుమార్తెలు షణ్ముఖ సంతోషి(ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం), దేవి అమృత(8 వ తరగతి), చైత్ర(2 వ తరగతి)లకు కూటమి ప్రభుత్వంలో ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికి రూ. 13 వేలు చొప్పున రూ. 39 వేలు బ్యాంకు ఖాతాలో జమయ్యాయని మురకొండ కనకమహాలక్ష్మి సూర్య చంద్రరావు సంతోషం వ్యక్తం చేసారు.ఈ మొత్తం మా ముగ్గురు అమ్మాయిల చదువులకి ఉపయోగిస్తామని వారు అన్నారు.

## రాజమండ్రి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి జేడి ఆర్ ఎఫ్ ఘన సన్మానం













**రాజమహేంద్రవరం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు జర్నలిస్ట్ డెమోక్రసీ రైట్స్ ఫోరం జేడి ఆర్ ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.జేడి ఆర్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మేడ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు మారంపూడి సోమరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేఖర్ల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని కోరారు. అలాగే ప్రెస్ క్లబ్‌లో కొత్త సభ్యులకు వెంటనే సభ్యత్వాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోతా బాల విజయ సారధి మాట్లాడుతూ నూతన సభ్యులకు సభ్యత్వాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విలేఖర్ల సమస్యల పరిష్కారానికి జేడీఆర్ ఎఫ్ కలిసి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీఆర్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గోరెలా రమణ, వై. నరేష్, కోశాధికారి పిచ్చుక మహేష్, మీడియా కో-ఆర్డినేటర్ రమేష్, సభ్యులు రాఘవేంద్ర, యాకోబ్, సోమశేఖర్, నాగరాజు, కత్తి శ్రీను, ఇతర నాయకులు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ఏలేశ్వరం పీఎం శ్రీ గురుకుల పాఠశాల కళాశాలలో మెగా పీటీఎం 4.0




**ఏలేశ్వరం, జూలై 24 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల,కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం) 4.0 కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ కె శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి),నాయకులు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి



తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ,ఆరోగ్య పరిస్థితులు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు.అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు క్రీడా పోటీల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు,విద్యా ప్రగతిపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెరుగుతుందని పేర్కొన్నారు.విద్యార్థులను ఉన్నత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుతోందని పేర్కొన్న ఆయన,విద్యార్థులు పోటీ తత్వంతో విద్యను అభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు.విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, నైతిక విలువలు, క్రమశిక్షణ, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై ఆయా శాఖల అధికారులు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లల విద్యాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజువర్మ, ఎస్ఐ ఎన్ రామలింగేశ్వరరావు, ఎంఈఓ అబ్బాయి, శ్రీమతి వరలక్ష్మి, యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సౌభాగ్య,శంఖాని బాబ్జీ,కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ఎన్నికల్లో ఆర్ పి ఐ అథవాలే పార్టీ పోటీ

వర్కింగ్ ప్రెసిడెంట్ డా వెంకట స్వామి వెల్లడి



**రాజమహేంద్రవరం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో జరిగే అన్ని ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) అథవాలే పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం వెంకటస్వామి చెప్పారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అథవాలే పార్టీకి కేంద్రమంత్రి రామ్‌దాస్ అథవాలే ప్రెసిడెంట్ గా ఉన్నారని, 31రాష్ట్రాలలో ఈ పార్టీకి శాఖలు ఉన్నాయని వివరించారు. తాను కర్నాటకకు చెందిన వ్యక్తినని, బెంగుళూరులో స్థిరపడ్డానని తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేస్తున్న తమ పార్టీ మహారాష్ట్రలో బలంగా ఉందని, కర్ణాటక, నాగాలాండ్ తదితర చోట్ల తమ పార్టీకి ప్రజాప్రతినిధులు ఉన్నారని డాక్టర్ వెంకటస్వామి తెలిపారు. జనరల్ సీట్లతో కూడా దళితులు పోటీచేసి విజయాన్ని అందుకున్నారని ఆయన సోదాహరణంగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో పార్టీని పటిష్ఠం చేస్తామని ఆయన చెప్పారు. భూ సమస్యలు, భూ సంస్కరణలు, పేదలకు భూ పంపిణీ వంటి అంశాలపై దృష్టి పెడతామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జ్., కోస్తా ఇంచార్జి అల్లాడ వీర్రాజు, అప్పలరాజు, అప్పలస్వామి, శ్రీనివాస్, పరశురామ్, రాజు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల పురోగతిపై తల్లిదండ్రులతో సమీక్ష -- కోట బీసీ గురుకులంలో మెగా పీటీఎం 4.0



**నెల్లూరుజిల్లా కోట మండల కోట జూలై 24 (అఖండ భూమి న్యూస్):** కోట మండలంలోని బీసీ గురుకులంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ సరిత రోజిలిన్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (మెగా పీటీఎం 4.0) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, హాజరు, అభ్యాస ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ప్రిన్సిపాల్ సరిత రోజిలిన్ తెలిపారు.విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించారు. ఇంటి వద్ద పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అందజేసి, ప్రతి విద్యార్థి పురోగతిపై వివరించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ కోట మండలం మాజీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి , తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు జజలీల్ అహ్మద్, ఎమ్మార్వో జె జె రావు, మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య, పాల్గొన్నారు.తల్లిదండ్రులు కూడా పలు సూచనలు చేసి, పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లేపల్లి గ్రామం లో మెగా పేరెంట్స్ డే 4.0లో పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్






**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 24 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే 4.0 కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ప్రతి విద్యార్థిపై సుమారు రూ.75 వేల వరకు వ్యయం చేస్తూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఆధునిక మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి సాంకేతిక రంగంలో ముందంజలో ఉండేలా ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌ల ద్వారా శిక్షణ అందిస్తున్నారని, నాణ్యమైన విద్యతో పాటు ప్రత్యేక మెనూతో పౌష్టికాహారాన్ని కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణలు, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కంచర్ల సుబ్రహ్మణ్యం,బత్తుల రమణ, సొసైటీ చైర్మన్ దిద్ది శ్రీను, మాజీ సర్పంచ్ బలిరెడ్డి గంగరాజు,గ్రామం టీడీపీ అధ్యక్షులు తెలంగారెడ్డి భద్ర రావు సీనియర్ టీడీపీ నాయకులు కాటేపలి భద్రం, తలారి బాబురావు, చింతపల్లి వీర భద్ర రావు,తెలగ రెడ్డి ప్రకాష్, దార్లంక నూకరాజు, బత్తుల కాపు, బలిరెడ్డి శివపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగంపేట హైస్కూల్లో ఘనంగా తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

-విద్యార్థుల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమన్న వక్తలు

-ఎవరెస్టు శిఖరాన్ని అదిరిహించిన వికలాంగ విద్యార్థికి సన్మానం



**గొలుగొండ జూలై 24 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి. నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. సమావేశంలో విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, పాఠశాల అభివృద్ధి, పరిశుభ్రత వంటి అంశాలపై చర్చించారు. అనంతరం తల్లిదండ్రుల కోసం సరదా ఆటల పోటీలు నిర్వహించి విజేతలను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, పోలవరం జిల్లా ఇన్‌చార్జి గాదె శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుర్ల బాజ్జి, విద్యా కమిటీ చైర్మన్ గుడివాడ మురళి, వైసీపీ నాయకులు జువ్వల దేముడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గోకవరంలో ఇటుక బట్టీలే లేవట!

-లోకాయుక్తలో ఫిర్యాదు-ఎండిఓ ,ఎమ్మార్వోలు పరస్పర విరుద్ధ నివేదికలు

-కాలుష్యం లేదు... కానీ పొగ వస్తుంది: గోకవరం కార్యదర్శి,

-రూ. 500 కోట్లు ప్రభుత్వ ఆదాయానికి గండి?





**రాజమహేంద్రవరం; జూలై 24 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో ఇటుక బట్టీలు ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేయడమే కాక, విపరీతమైన కాలుష్యం వెదజల్లడంతో మండల ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. గోకవరం మండలంలో సుమారు 14 గ్రామాలు ఉండగా వీటిలో అధికారికంగా గుర్తించిన బట్టీలు సంఖ్య పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. మండల పరిషత్ అధికారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీల కార్యదర్శులు 38 బట్టీలు ఉన్నాయని నివేదిక చెప్తుండగా, మండల తాసిల్దారు ఆధ్వర్యంలోని ఆయా గ్రామాల వీఆర్వోలు 29 మాత్రమే ఉన్నాయని నివేదికలు ఇస్తున్నారు. ఇటీవల కోరుకొండ మండలానికి చెందిన పోసుపో యెహోషువ (శివ) అనే సామాజిక కార్యకర్త పర్యావరణానికి, ప్రజల ప్రాణాలకు నష్టం కలిగిస్తూ మరో ప్రక్క ప్రభుత్వ ఆదాయానికి కోట్లాది రూపాయల ఆదాయానికి గండి పడుతుందనే కారణంతో ఇటుక బట్టీల యాజమాన్యాలపైన సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర లోకాయుక్త లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఫిర్యాదు పై స్పందించిన యం లోకాయుక్త గోకవరం మండలం అధికారులకు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ,రెవెన్యూ అధికారులకు ఈ అంశంపై వివరణ కోరుతూ నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ నోటీసులపై జిల్లా పంచాయతీ అధికారులు స్పందిస్తూ సీతా నగరం మండల డిప్యూటీ ఎండిఓ తో సర్వే చేయించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు డిప్యూటీ ఎండిఓ గోకవరం మండలం లో సంబంధిత మండల అధికారికి (ఎండిఓ) తెలియకుండా అన్ని గ్రామ పంచాయతీలలో తిరిగి సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శుల నుంచి, వీఆర్వోల నుంచి, నివేదిక రాసుకొని వెళ్ళిపోయినట్టు తెలుస్తుంది. అయితే, మండలంలోని ఇటుక బట్టీలపై లోకాయుక్తలో పిటిషన్ నమోదు కావడం గానీ నోటీసులు అందుకోవడం గానీ ఆ నోటీసులకు డిప్యూటీ ఎండిఓ సర్వే చేసి కార్యదర్శుల నుంచి ,వీఆర్వో నుంచి నివేదిక తీసుకోవడం గురించి తమకు తెలియదని ప్రస్తుత ఎండిఓ తెలిపారు. గోకవరం గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇన్చార్జి ఈవో పీ ఆర్ డి సూరిబాబు మాట్లాడుతూ గ్రామంలో ఇటుక బట్టీలు ఉన్నాయి కానీ, కాలుష్యం లేదనీ, పొగ మాత్రం వస్తుందని తెలిపారు. అయితే సంబంధిత భట్టీల యజమానుల నుంచి పన్ను వసూలు చేస్తున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలో ఇటుక బట్టీల సంఖ్య పని విధానం వాటి నుంచి వెలువడే కాలుష్యం తీవ్రత పన్ను వసూలు ప్రజల ఫిర్యాదులు తదితర అంశాలన్నీ మండల అధికారులకు తెలియకపోవడం బట్టి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త యెహోషువ మీడియాతో మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలకు పైగా మండలంలో ఇటుక బట్టీలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని రాత్రి వేళల్లో ప్రజలకు చెందిన చెరువుల నుంచి కాలువల నుంచి ప్రభుత్వ భూముల నుంచి మట్టిని దొంగలిస్తున్నారని ఆ మట్టిని బట్టలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. 30 సంవత్సరాలుగా రైతులు ఎందరో మారారని ఒకే భూమిపై ఎన్ని సంవత్సరాలుగా బట్టీలు నిర్వహించడమన్నది అసాధ్యమని ఈ మేరకు ప్రభుత్వానికి సుమారు రూ .500 నుంచి 1000 కోట్లు వరకు ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని పేర్కొన్నారు ఇదే అంశంపై ప్రభుత్వానికి ఆదాయం లభించేలాగా బట్టీల నుంచి ప్రజలు కాలుష్యం బారిన పడకుండా కాపాడాలని సామాజిక బాధ్యతతో లోకాయుక్తలో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. ఇకనైనా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో బట్టీల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పంచాయితీ ,మండల అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రజా సంఘాలు తోపాటు యెహోషువ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలి

ఆహ్లాదకరంగా, అట్టహాసం గా సాగిన మెగా పిటీఎం





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 24 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు తల్లిదండ్రులే తొలి గురువులని, విద్యార్థుల భవితవ్యంపట్ల గురువుల వలె, తల్లిదండ్రులకు పూర్తి బాధ్యత ఉంటుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, రాజేంద్రపాలెం బాలికలు, బాయ్స్ 1, బాయ్స్ 2, ఆశ్రమ పాఠశాలలతో పాటు, కొయ్యూరు ప్రభుత్వన్నత, గురుకుల పాఠశాలలు, కాకరపాడు గురుకుల కళాశాల, అలాగే మండలంలోని శరభన్నపాలెం, నడింపాలెం, పెదమాకవరం, వైఎన్ పాకలు, రావణా పల్లి, చిట్టింపాడు, డౌనూరు, కొమ్మిక, యు. చీడిపాలెం, పలకజీడీ, ఎం. భీమవరం, మంప గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోనూ, మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లోనూ, బాలారం ఏకలవ్య, జిల్లా పరిషత్ పాఠశాల, పలు ప్రైవేట్ పాఠశాలల్లోనూ మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లు పండగ వాతావరణం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి, క్రమశిక్షణకు తగిన సూచనలు సలహాలు అందించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగపర్చుకోవాలని వక్తలు కోరారు. పీ మాకవరం ఆశ్రమ పాఠశాలలో ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి ఏ టి డబ్ల్యూఓ క్రాంతి కుమార్ పాల్గొని కూటమి ప్రభుత్వం ప్రైవేటు స్కూల్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని సంకల్పంతో అనేక వసతులు విద్యార్థులకు కల్పిస్తుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సంధ్య మాట్లాడుతూ. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సంకల్పంతో ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు కష్టించి పనిచేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం టెన్త్ క్లాస్ పరీక్షల్లో పాఠశాలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు అదేవిధంగా పాఠశాలలో ప్రతి క్లాస్లో మొదటి ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు కూడా బహుమతులు అందజేశారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగేవేరువేరు చోట్ల జరిగిన ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ పి ఎస్ కుమార్ , తహసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో తదితర మండల అధికారులు, స్థానిక నాయకులు రామనాపల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి, ఆయా పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు, విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

# యలమంచిలి వద్ద పనిచేసిన శివకుమార్ అనే వ్యక్తిని సున్నిపెంటలో ఎవరు నమ్మవద్దు ఈ వ్యక్తి ఎలమంచి రవి వారి సతీమణి వద్ద ఒక కోటి 25 లక్షలు తీసుకున్నది అబద్ధమా






**శ్రీశైలం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంటలో రెండు మూడు సంవత్సరాలు నివసించినశివకుమార్ అనే వ్యక్తిపై అనేక కేసులు ఇతనిపై ఉన్నాయి పంజాగుట్ట ఏరియాలో హోటల్ అద్దెకు తీసుకొని ఆ హోటల్ కి దొంగ డాక్యుమెంట్ సృష్టించుకుని అతను ఉంటున్నహోటల్ నాదే అనడంతో సంబంధిత వ్యక్తులు ఇతనిపై పంజాగుట్టలో ఏరియాలో,యలమంచిలి రవి, వద్ద పనిచేసిన శివకుమార్, పై కేసు నమోదు చేయగా శివకుమార్ పై ఎఫ్ ఐ ఆర్ అయింది,య లమంచిలి రవి,కి సంబంధించిన గోశాలలో పనిచేస్తూ ఉండి గోవులని మూడు లారీలతో ఆత్మకూరుకు శివకుమార్ అనే వ్యక్తి తరలించి అమ్ముకోవడం జరిగింది, ఆ గోశాలలో అనుబంధంగా ఉండే కుటుంబాలను అడిగితే వారే తెలుపుతారు ఇతను గురించి అలానే ఇతను యలమంచిలి రవి, దగ్గర పనిచేయడానికి వచ్చియలమంచిలి రవి, ఇంటిపై కన్ను వేసి ఆ ఇంటిని ఎలాగైనా అతని సొంతం చేసుకోవాలని దొంగ డాక్యుమెంట్ లు, సృష్టించుకుని య లమంచిలి రవి, సొంత ఇంటికి రవి,ఇంటిపై కన్నేశాడని తెలుసుకొని ఈ శివకుమార్ ని కొంతకాలం నివసించేందుకు ఇచ్చిన ఆ ఇంటికి శివకుమార్ అనే వ్యక్తి అతను,ఇంటికి అతని పేరు పైన కరెంటు బిల్లులు సృష్టించుకుని ఆ ఇల్లు ఆస్తులు నావే అంటూ ఆ ఇంటికి సంబంధించిన యజమాని యలమంచిలి రవి,వారి సతీమణి ఈ విషయం తెలుసుకొని ఈ శివకుమార్ అనే వ్యక్తిపై సున్నిపెంట పోలీస్ స్టేషన్లో కేసు పెట్టగా ఇతనిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినది యలమంచిలి రవి ఆస్తులకు కన్నయ్య అనే వ్యక్తికి ఎటువంటి సంబంధం లేదని ఈ ఆస్తులన్నీ యలమంచిలి రవి వారి సతీమణి శ్రీధర్, అనే వ్యక్తికి, లిఖితపూర్వకంగా రాసి ఇవ్వడం అయిందని అని కన్నయ్య పేర్కొన్నారు శివకుమార్అనే వ్యక్తి,యలమంచిలిరవి,దగ్గర పని కోసం వచ్చి అతను మరణించిన అనంతరం ఈ ఆస్తులన్నీ నావే అన్నందున దీనిపై సున్నిపెంట పోలీస్ స్టేషన్లోవారిసతీమణి,కంప్లైంట్ఇవ్వగా ఎఫ్ఐఆర్ బుక్ అయిందని పైన తెలిపిన విధంగా జరిగింది అని కన్నయ్య తెలిపారు ఇకనైనా శివకుమార్ నాపై తప్పుడు ఆరోపణలు చేయవద్దని ఆరోపణలు చేస్తే ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని నీ గురించి కథలుగా,పాత సున్నిపెంట,రైతులు నీ గురించి అడిగితే నీ కథ మొత్తం సున్నిపెంట పాత సున్నిపెంట రైతులు నీ గురించి కథలు కథలుగా మొత్తం వివరిస్తారు వారి ఆస్తులు వారి ఇష్టం శివకుమార్ నీకు శ్రీధర్ కు ఏదైనా ద్వేషాలు ఉంటే నువ్వు శ్రీధర్ శివకుమార్ కలిసి తేల్చుకోండి,నన్ను అనవసరంగా నాపై తప్పుడు ప్రచారం మానుకుంటే మంచిదని శ్రీధర్, మీకు ఏమైనాఉంటే మీరుమీరు తెలుసుకోండి తప్ప నాపై దుష్ప్రచారం మానుకో శివకుమార్ మరి నువ్వు ఒక కోటి 25 లక్షలు ఎలమంచిలి రవి సతీమణి దగ్గరఎందుకు తీసుకున్నావు ఆ విషయాన్ని నువ్వు ఎందుకు బయట పెట్ట లేవో బహిర్గతంగా తెలపాలి నువ్వు ఎన్ని ఏం చేసుకున్నా ఆస్తి నీది కాదని నువ్వు యలమంచిలి రవి వారి సతీమణని వద్ద ఒక కోటి 25లక్షలు,ఎందుకు!తీసుకున్నావో ఈ విషయాన్ని కూడా బహిరంగంగా ప్రజలకు నువ్వు తీసుకున్న కోటి 25 లక్షలకు ఆధారాలు అన్ని విధాలుగా శ్రీధర్ వద్ద ఉన్నాయి శివకుమార్ ఈ విషయాన్ని కూడా ప్రజలకు నిన్ను నీవెనుకాల ఉండినడిపించే వ్యక్తులకు ఈ విషయాన్ని నువ్వు,తెలపాలి అంతేకాకుండా శ్రీశైల మండలం ఇన్చార్జి యుగంధర్ రెడ్డి పైన నువ్వు అభండాలు మోపినంత మాత్రాన అవి నిజం కాదని ప్రతి ఒక్క పాత సున్నిపెంటకు చెందిన ఏ ఒక్క గడపను అడిగిన ఈ విషయం చెబుతుందని శివకుమార్ మోసాలు వారిని అడిగితే బయటపడతాయని అక్కడ స్థానికులు తెలిపారు.

# ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి:పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**బెల్లంపల్లి జులై 24(అఖండ భూమి న్యూస్):** తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్,ఏసీపీ కిరణ్ కుమార్,సీఐ దేవయ్య లు సీపీ కి పుష్పగుచ్ఛం అందించి ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం డీసీపీ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు,దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు,పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను పరిశీలించారు.ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని సూచించారు.కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శిస్తూ,వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.సిబ్బంది విధి నిర్వహణను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ,అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు.భూ వివాదాలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా,నిజాయితీతో విచారించి, చట్టబద్ధంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తులపై అనవసరంగా బలప్రయోగం చేయరాదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మేరకే చట్టబద్ధమైన బలాన్ని వినియోగించాలని సూచించారు.నేరాల నియంత్రణ కోసం రాత్రి వేళల్లో ప్రివెంటివ్ పెట్రోలింగ్, వాహనాల తనిఖీలు నిర్వహించాలని, సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు.ప్రతి సర్కిల్లో సమస్యలు తలెత్తకముందే వాటిని గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.నేరాల దర్యాప్తులో వస్తున్న తాజా పరిణామాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని,ముఖ్యంగా ఎస్ఐ స్థాయి నుంచి పైస్థాయి అధికారులందరూ సీసీటీఎన్ఎస్, సమాచార సాంకేతికత (ఐటీ),ఆధునిక పోలీసింగ్లో వినియోగిస్తున్న సాంకేతిక వ్యవస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో సాంకేతికత వినియోగం మరింత పెరుగుతుందని,ప్రమోషన్లతో బాధ్యతలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి అధికారి తమ సాంకేతిక నైపుణ్యాలను(సాఫ్ట్ స్కిల్స్) అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రతి పిటిషన్ను క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారుల వివరాలను సమగ్రంగా ధృవీకరించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి పిటిషనర్తో మర్యాదపూర్వకంగా, ఓర్పుతో వ్యవహరించి,చట్ట పరిధిలో సాధ్యమైనంత సహాయం అందించాలని సూచించారు.విధి నిర్వహణలో ఎలాంటి పక్షపాతం లేకుండా నిష్పాక్షికంగా వ్యవహరించి, చట్టబద్ధంగా ప్రజలకు న్యాయం చేయడమే ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సాయం అందజేత...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చందూరు మండలం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చందూరు మండలం గుంద్రపల్లి గ్రామానికి చెందిన భూతరాజు పెద్ద సత్తయ్య అకాల మరణం చెందడం పట్ల గ్రామస్తులు, స్థానిక నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..పెద్ద సత్తయ్య మరణవార్త తెలుసుకున్న గుంద్రపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాసాల జనార్ధన్ రెడ్డి మృతుని నివాసానికి చేరుకుని, ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు..ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న మృతుని కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, వారిని ఓదార్చి తన గాఢ సానుభూతిని తెలియజేశారు..అనంతరం మృతుని కుటుంబ తక్షణ అవసరాల నిమిత్తం, మానవతా దృక్పథంతో రూ. 10,000 (పది వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని కాసాల జనార్ధన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు..పెద్ద సత్తయ్య కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు..ఈ కష్టసమయంలో బాధితులకు తోడుగా నిలిచిన నాయకులను స్థానికులు, గ్రామస్తులు అభినందించారు..ఈ కార్యక్రమంలో చందూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, మాజీ గ్రామ సర్పంచ్ తీగల సుభాష్, కాంగ్రెస్ పార్టీ గుంద్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి, చొప్పరివారి గూడెం గ్రామ సర్పంచ్ జాల వెంకన్న, 4వ వార్డు సభ్యులు తిరుమణి శ్రీనివాస్, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు వందనపు నరేందర్, మరియు కట్కూరి రంగారెడ్డి, తీగల కృష్ణయ్య, ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభివృద్ధి కొరకు మా కుటుంబం అహర్నిశలు కృషి





**వెల్దుర్తి జూలై 24 (అఖండ భూమి న్యూస్):** టిడిపి అభివృద్ధి కొరకు ఎల్ ఈ మాజీ జెడ్పిటిసి సంజన గౌడ్ తనయుడు ఎల్ ఈ తిరుమలేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్వగృహం నందు పాత్రికేయల సమావేశం నిర్వహించారు. టిడిపి ప్రభుత్వం నందు ఒక బాధితునిగా కొనసాగుతున్నాని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో దాదాపు 25 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు కృషి చేస్తున్నామని అన్నారు. మా కుటుంబీకులు గ్రామానికి ఎన్నో సేవలు చేశారని అన్నారు. మా నాన్నగారు అయినటువంటి ఈ యల్ సంజన్న గౌడ్ ప్రెస్ మీట్ లో కలవడం వెనక్కి తీసుకుంటున్నామని అన్నారు. బంధువులు బంధుత్వం వేరే రాజకీయాలు వేరు అని అన్నారు. నేను ప్రభుత్వ వైద్యశాలను నందు కమిటీ మెంబర్గా కొనసాగుతున్నందున ఎవరెవరో ప్రెస్ మీట్ లు పెట్టి గ్రామానికి సేవలు చేస్తామని ప్రగల్భాలు పలికితే సహించమన్నారు. రాజకీయ చతురత మా రక్తంలోనే ఉందన్నారు. గ్రామానికి ఎన్నో సేవలు చేస్తామని నమ్మించే వారి మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శామ్ బాబు బలపరిచిన వ్యక్తి మాత్రమే గెలుపుకు నాంది పలుకుతారని హితవు పలికారు. బెజ్జం పార్థసారథి రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మా అమ్మగారు సర్పంచ్ గా ఎన్నో సేవలు అందించిన ఘనత మా కుటుంబానికి దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు గారు అధికార పార్టీ నాయకులకు కార్యకర్తలకు అవకాశం ఇస్తారన్నారు. మా కుటుంబం పై టార్గెట్ చేస్తే వారికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని హెచ్చరించారు. మా పార్టీ ప్రయోజనాల కోసం మాత్రమే సమావేశం నిర్వహించామని అన్నారు. ఎవరు పడితే వారు స్టేట్మెంట్లు ఇస్తూపోతూ ఉంటే మా పార్టీ ని కాపాడుకునే బాధ్యత మాకుందన్నరు. మునుముందు గ్రామంలో ఎవరు ప్రెసిడెంట్ గా పార్టీ తరపున నిలబడతారు ఎవరు ఊహించనిదని అన్నారు. ప్రజలకు సేవ చేసేవారు ముందుకు రావాలి అంటే అంత ఈజీ ఆశమాసి కాదు అని హితోపదేశం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం ఎంపీపీఎస్ స్కూల్ లో మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ డే ఘనంగా నిర్వహించారు



**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పెద్ద దోర్నాల మండలంలోని ఎంపీపీఎస్ స్కూల్ ఈరోజు మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ డేను ఘనంగా నిర్వహించారు పేరెంట్స్ మీటింగ్ కి సభ అధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు కె నతానిల్ అధ్యక్షత వహించి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల మండలం లోని అన్ని స్కూళ్లలో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలు, పాఠశాల అభివృద్ధి అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పరం చర్చించడం జరిగింది ఉపాధ్యాయులు కే నతానిల్ తల్లిదండ్రులకి కి బహుమతులు అందజేశారు మరియు గ్రామ స్కూల్ విద్యా కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న విద్యా కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ, పాఠశాల--తల్లిదండ్రుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ సమావేశం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# డౌనూరు పీహెచ్సీలో హోమియోపతి మందుల పంపిణీ

తాజంగి హోమియోపతి వైద్యాధికారి "కె.ఉదయ్ సందీప్"



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 24 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలంలో డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డా. వినయ్ కుమార్, డా. భవాని సమక్షంలో హోమియోపతి డిస్పెన్సరీ తాజంగి గవర్నమెంట్ హోమియోపతి వైద్య అధికారి డా.కె ఉదయ సందీప్ సీజన్లో వచ్చు వ్యాధిని దృష్టిలో ఉంచుకొని హోమియోపతి మందులను పంపిణీ చేశారు. డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 31 గ్రామ ప్రజలకు 6000 మంది ప్రజలకు 90000 హోమియోపతి మందులు అందించారు. జలుబు, దగ్గు, జ్వరము వంటి వ్యాధులను తగ్గించుటకు ఆ గ్రామాల్లో ఉన్నటువంటి ఆశా కార్యకర్తలకు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కి హోమియోపతి మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. దగ్గు,జలుబు, జ్వరం ఉన్న వారు మూడు రోజులుపాటు మోతాదు ప్రకారము వాడితే వ్యాధి నివారణ అవుతుందని డా. ఉదయ్ సందీప్ ఆశా వర్కర్లకు తెలిపారు. ఒక సంవత్సర వయసు లోపు పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఈ మందులు తీసుకోరాదని వివరించారు. డౌనూరు పరిధిలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కూడా ఈ మందులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హెచ్ ఈ ఓ అప్పలనాయుడు, . ఎం పి హెచ్ ఎస్ రాణి, పి.రాజు బాబు, ఎమ్మెల్ హెచ్ పి వై.పావని, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి సహకారాన్ని అందిస్తా..

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు







**శంఖవరం జూలై 24 (అఖండ భూమి న్యూస్):** పాఠశాల అభివృద్ధికై తనవంతు పూర్తి సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్ హామీ ఇచ్చారు. శంఖవరం మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్, కెజిబివి , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం రోజున "మెగా పేరెంట్ మీట్ 4.0" (ఉపాధ్యాయుల-తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం) అత్యంత వైభవంగా, పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సాధించిన అద్భుతమైన ప్రతిభను, విజయాలను కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇలాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులున్న పాఠశాలలో చదవడం విద్యార్థుల అదృష్టమని సురేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు తల్లిదండ్రులను, విశిష్ట అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన రంగోలి (ముగ్గుల) పోటీలు, టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుట) పోటీలలో తల్లులు, తండ్రులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. సుమారు 40 మందికి పైగా తల్లులు రంగోలి పోటీల్లో తమ ప్రతిభను చాటారు. పాఠశాలలో ఒకేషనల్ బ్యూటీ కోర్సు నేర్చుకుంటున్న విద్యార్థినులు తమ తల్లుల చేతులకు విభిన్న డిజైన్లలో మెహందీ (గోరింటాకు) దిద్ది అందరి ప్రశంసలు అందుకున్నారు. సుమారు 320 మందికి పైగా తల్లిదండ్రులు హాజరై, తమ పిల్లల విద్యా ప్రగతి, మానసిక వికాసం , పాఠశాల అభివృద్ధి విషయాలపై ఉపాధ్యాయులతో ముఖాముఖి చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా , ఎంఈఓ ఎస్. వి. రమణ, ఎంఈఓ-2 టి. గోవింద్ , ఎస్ఎంసి చైర్మన్ జి. లక్ష్మీ జ్యోతి , పాఠశాల ప్రిన్సిపల్ ఎ. వీర రాజు , కెజిబివి ప్రిన్సిపల్ బాల కుమారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా జూలై 24 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం లోని వి.ఏ.ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సర్ సమీక్ష సమావేశంలో బూత్ లెవెల్ కో-ఆర్డినేటర్లతో మరియు బిఎల్ఎలతో జరిగిన సమావేశంలో దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తో కలిసి పాల్గొన్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత..ఈ సందర్భంగా మాట్లాడుతూ...సర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి ప్రతి అర్హుడైన ఓటరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్ఎలు, బి.ఎల్.వోలు మరియు బూత్ లెవెల్ కో-ఆర్డినేటర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు, పార్టీ శ్రేణులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లు మరియు ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు పురుగుల భోజనం...!



**నల్లగొండ జిల్లా జూలై 24 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాలలో పురుగుల భోజనం ఘటన అత్యంత అమానుషం -- బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు వడ్డించిన భోజనంలో పురుగులు రావడం రాష్ట్ర విద్యా వ్యవస్థకు తీరని మచ్చ అని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ పాఠశాలల్లోనే విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడడం దారుణమన్నారు..విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన ప్రభుత్వం, పురుగుల భోజనం అందించే స్థాయికి వ్యవస్థను దిగజార్చడం సిగ్గుచేటని మండిపడ్డారు, విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిన ఈ ఘటనపై ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా వెంటనే ఉన్నతస్థాయి విచారణ జరిపి, సంబంధిత ప్రిన్సిపాల్, క్యాటరింగ్ కాంట్రాక్టర్, ఆహార నాణ్యతను పర్యవేక్షించాల్సిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, వారి మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు..రాష్ట్రవ్యాప్తంగా అన్ని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అందిస్తున్న భోజన నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన, పోషకాహారం అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు, పేద విద్యార్థులు చదువుకోవడానికి వచ్చిన రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్లక్ష్యానికి కేంద్రాలుగా మార్చితే ప్రజలు సహించరని హెచ్చరించారు..విద్యార్థుల ఆరోగ్యంతో నిర్లక్ష్యం చేసిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాల్సిందేనని కొమ్ము గణేష్ స్పష్టం చేశారు...